Epaper : Pallevelugu Epaper Stand

పల్లె ప్రగతి.. ప్రజావెలుగే లక్ష్యం..

# పల్లెవెలుగు

తెలుగు దిన పత్రిక

శుక్రవారం | 19 | ఫిబ్రవరి 2021 | సంపుటి : 8 | సంచిక : 273 | పేజీలు : 8 | వెల : రూ.4/-


Printed and Published From : Kurnool, Vijayawada, Anantapur, Tirupathi, Nellore, Kadapa



మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అరెస్టు



మాస్కులు లేకుండా బర్త్‌డే పార్టీ.. మంత్రికి కరోన



## 40 దేశాలకు పైగా భారత్
# బయోటెక్ టీకా

**బెంగళూరు:** తమ కరోనా నిరోధక టీకా కొవాగ్జిన్‌ను నలభైకి పైగా దేశాలకు సరఫరా చేసేందుకు సన్నాహాలు చేస్తున్నామని ప్రముఖ ఫార్మా సంస్థ భారత్ బయోటెక్ వెల్లడించింది. ఇందుకు అవసరమయ్యే అవసరమైన అధికారిక అనుమతుల కోసం దరఖాస్తు చేసినట్టు సంస్థ వెల్లడించింది. ఈ వారం చివర్లోగా బ్రెజిల్‌తో సహా పలు అరబ్ దేశాలకు మిలియన్ డోసుల వ్యాక్సిన్ పంపనున్నట్టు సంస్థ ప్రకటించింది. కాగా, అంతర్జాతీయ మార్కెట్లో వీటి ధర పలు అంశాలపై ఆధారపడి ఉంటుందని తెలిపింది. అంతేకాకుండా అమెరికాలో తమ టీకా విక్రయాలకు గాను అక్కడి ఫార్మా సంస్థ ఆక్యుజెన్‌తో ఒప్పందం కుదుర్చుకున్న సంగతి తెలిసిందే. ఈ టీకా వాడకం సురక్షితమని భారత్‌లో ఔషధ నియంత్రణ సంస్థలు స్పష్టం చేసినప్పటికీ.. భారత్ బయోటెక్ నియమాలను అనుసరించి ప్రకారం 25,800 మంది వాలంటీర్లపై మానవ ప్రయోగాలు నిర్వహించటం గమనార్హం. కాగా, మార్చిలో వెలువడనున్న ఫలితాలను గురించి వేచిచూస్తున్నామని సంస్థ తెలిపింది.

# ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ విడుదల




**దిల్లీ:** ఆంధ్రప్రదేశ్‌లో ఖాళీ అయిన ఎమ్మెల్యే కోటాలోని 6 ఎమ్మెల్సీ స్థానాలకు కేంద్ర ఎన్నికల సంఘం గురువారం షెడ్యూల్ విడుదల చేసింది. ఫిబ్రవరి 25న ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానుంది. నామినేషన్ల దాఖలుకు మార్చి 4న తుదిగడువు. నామినేషన్ల ఉపసంహరణకు మార్చి 8 తుది గడువు. మార్చి 15న ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు పోలింగ్ నిర్వహిస్తారు. అదే రోజు సాయంత్రం 5గంటల నుంచి ఓట్లు లెక్కిస్తారు. తెదేపా నేతలు గుమ్మడి సంధ్యారాణి, గుండుమల తిప్పేస్వామి, వీవీవీ చౌదరితో పాటు వైకాపా నేతలు మహ్మద్ ఇక్బాల్, పిల్లి సుభాష్ చంద్రబోస్, చల్లా రామకృష్ణారెడ్డి స్థానాల్లో ఈ ఎన్నికలు నిర్వహిస్తున్నారు. సంధ్యారాణి, తిప్పేస్వామి, వీవీవీ చౌదరి, మహ్మద్ ఇక్బాల్ పదవీ కాలం పూర్తవగా.. పిల్లి సుభాష్ రాజ్యసభకు ఎన్నికయ్యారు. మరోవైపు చల్లా రామకృష్ణారెడ్డి కరోనాతో ఇటీవల మృతిచెందారు.



# దేశవ్యాప్తంగా రైల్‌రోకో

**దిల్లీ:** నూతన వ్యవసాయ చట్టాలను వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ రైతు సంఘాలు ప్రకటించిన దేశవ్యాప్తంగా రైల్‌రోకో కొనసాగుతోంది.గురువారం మధ్యాహ్నం 12 గంటల నుంచి 4 గంటల వరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు రైతు సంఘాలు గత వారం ప్రకటించాయి. ఈ నేపథ్యంలో దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో రైతు మద్దతుదారులు పట్టాలపై బైఠాయించి రైళ్లను స్తంభింపజేశారు. బెంగళూరులోని రైల్వే స్టేషన్లలోకి ఆందోళనకారులను వెళ్లకుండా పోలీసులు అడ్డుకోవడంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. బిహార్‌లో రైతులు పట్టాలపై పడుకొని నిరసన వ్యక్తం చేశారు. పట్నా జంక్షన్‌లో రైతు సంఘాలు రైళ్లను అడ్డుకొన్నాయి. రైల్‌రోకో సందర్భంగా అధికారులు రైళ్లను స్టేషన్లలోనే నిలిపివేశారు. పంజాబ్, హరియాణా, జమ్ముకశ్మీర్, కర్ణాటకలోని చాలా ప్రాంతాల్లో రైతులు పట్టాలపైకి చేరుకున్నారు. నూతన వ్యవసాయ చట్టాలను వెనక్కు తీసుకోవాలంటూ రైతులు నినాదాలు చేశారు.



# శ్వేతసౌధం.. ఓ స్వర్ణపంజరం

**వాషింగ్టన్:** శ్వేతసౌధంలో జీవనం ‘బంగారు పూత పూసిన పంజరం’లా ఉందని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ సరదాగా అభివర్ణించారు. గత అధ్యక్షులు చెప్పిన మాటలను ఉటంకిస్తూ ఆయన ఈ వ్యాఖ్య చేశారు. అధ్యక్ష బాధ్యతలు చేపట్టి 4 వారాలవుతున్న నేపథ్యంలో ఇప్పుడిప్పుడే తాను శ్వేతసౌధ జీవనానికి అలవాటు పడుతున్నట్లు చెప్పారు. ఇక్కడి జీవనంపై ఆయన ‘సీఎ న్ఎన్ టౌన్‌హాల్’ కార్యక్రమంలో మంగళవారం రాత్రి మాట్లాడారు. శ్వేత సౌధంలో జీవితం ఇంకా తనకు

...మిగతా 2లో

# మాస్కులు లేకుండా బర్త్‌డే పార్టీ.. మంత్రికి కరోనా



**ముంబయి :** దేశవ్యాప్తంగా కరోనా వ్యాప్తి కట్టడిలోనే ఉన్నప్పటికీ మహారాష్ట్రలో మాత్రం గత కొన్ని రోజులుగా కేసులు పెరుగుతున్నాయి. అయినప్పటికీ అక్కడి ప్రజలు నిబంధనలు పాటించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరి స్తున్నారు. ఇటీవల అక్కడ ఓ మంత్రి పుట్టినరోజు వేడుకలు జరగ్గా.. అందులో ఎవరూ మాస్కులు పెట్టుకోలేదట. తాజాగా ఆ మంత్రి కరోనా బారిన పడ్డారు.మహారాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి, ఎన్సీపీ రాష్ట్ర అధ్యక్షుడు జయంత్ పాటిల్‌కు కరోనా సోకింది. ఈ విషయాన్ని మంత్రి ట్విటర్ ద్వారా వెల్లడించారు. ‘కరోనా పరీక్షల్లో నాకు పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యింది. నేను ఆరోగ్యంగానే ఉన్నప్పటికీ వైద్యుల సలహాలు పాటిస్తున్నాను. త్వరలోనే కోలుకుంటానని ఆశిస్తున్నా. అప్పటి వరకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విధులు నిర్వర్తిస్తాను. ఇటీవల నన్ను కలిసిన వారందరూ స్వీయ నిర్బంధంలోకి వెళ్లాలని కోరుతున్నా’ అని పాటిల్ ట్విటర్‌లో పేర్కొన్నారు. ఫిబ్రవరి 16న జయంత్ పాటిల్ పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నారు. ముంబయిలోని మలద్ ఎస్టేట్‌లో జరిగిన ఈ వేడుకల్లో అనేక మంది పార్టీ కార్యకర్తలు, ఆయన అభిమానులు పాల్గొన్నారు. అయితే, అందులో ఎవరూ సామాజిక దూరం పాటించకపోగా.. కనీసం మాస్కులు కూడా ధరించలేదని వార్తాకథనాలు వచ్చాయి. అంతకుముందు పాటిల్ రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన పరివార్ సంవద్ యాత్రలో పాల్గొన్నారు. మహారాష్ట్రలో గత వారం రోజులుగా రోజువారీ కేసులు మూడు వేలకు పైనే ఉంటున్నాయి. బుధవారం ఏకంగా రికార్డు స్థాయిలో 4,700పైన కొత్త కేసులు నమోదయ్యాయి. 40 మంది వైరస్‌తో ప్రాణాలు కోల్పోయారు. రాష్ట్రంలో కరోనా మళ్లీ విజృంభిస్తున్న నేపథ్యంలో అక్కడి ప్రభుత్వం అప్రమత్తమైంది. నిబంధనలు పాటించకపోతే మళ్లీ లాక్‌డౌన్ విధిస్తామని సీఎం ఉద్ధవ్ ఠాక్రే హెచ్చరించారు.




# మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అరెస్ట్



**ఏలూరు :** పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన తెదేపా నేత, దెందులూరు మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్‌ను ఏలూరు పోలీసులు అరెస్టు చేశారు. పంచాయతీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏలూరు మండలం మాదేపల్లికి వచ్చిన ఆయనను ఏలూరు గ్రామీణ పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తీసుకెళ్లారు. పెదవేగి మండలం బి.సింగవరం గ్రామంలో బుధవారం రాత్రి చింతమనేని ప్రభాకర్ ప్రచారం నిర్వహించారు. అనంతరం వైకాపా–తెదేపా నేతల మధ్య ఘర్షణ జరిగింది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. మరోవైపు వైకాపా నేతల ఫిర్యాదు మేరకు ఘటనాస్థలంలో చింతమనేని లేనప్పటికీ ఆయనపైనా కేసు నమోదు చేసి తాజాగా అరెస్ట్ చేశారు.






## వామన్‌రావు హత్య ప్రభుత్వానిదే బండి సంజయ్



**పెద్దపల్లి :** పెద్దపల్లిలోని వామన్‌రావు తల్లిదండ్రులను గురువారం ఉదయం భాజపా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్, మాజీ ఎంపీ వివేక్, పలువురు భాజపా నేతలు పరామర్శించారు. అనంతరం బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ... వామన్‌రావు దంపతుల హత్యపై తెరాస నేతలు ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. ముమ్మాటికీ ఇది ప్రభుత్వ హత్యేనని ఆరోపించారు. ప్రభుత్వ ప్రమేయంతో పథకం ప్రకారమే వామన్‌రావు దంపతులను హతమార్చారన్నారు. “నిందితులను ఎన్‌కౌంటర్ చేసి చేతులు దులుపుకొనే ప్రయత్నం చేస్తే ప్రజలు తిరగబడతారు. వాళ్లమీద కఠిన చర్యలు తీసుకోవాల్సిందే. ఇన్వెస్టిగేషన్ పూర్తయిన తర్వాత మాత్రమే చర్యలు తీసుకోవాలి. ఈ హత్య వెనుక ఎవరున్నారో బయటకొచ్చిన తర్వాత ఏ చర్య తీసుకున్నా సమర్థిస్తాం. దీనిపై వెంటనే సీఎం స్పందించాలి” అని బండి సంజయ్ డిమాండ్ చేశారు. హైకోర్టు న్యాయవాదులు గట్టు వామన్‌రావు (49), నాగమణి (45) దంపతులను బుధవారం పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం కల్వచర్ల వద్ద గుర్తుతెలియని వ్యక్తులు దారుణంగా హత్య చేశారు. మంథని-పెద్దపల్లి ప్రధాన రహదారిపై పట్టపగలే నరికి చంపిన ఘటన రాష్ట్రంలో సంచలనం సృష్టించింది.

# పదో రోజూ ఇంధన ధరలు పైకే..!

**దిల్లీ:** దేశంలో ఇంధన ధరల పెరుగుదల రికార్డు స్థాయిలో కొనసాగుతోంది. ప్రభుత్వ రంగ చమురు సంస్థలు వరుసగా పదో రోజూ ఇంధన ధరలు పెంచాయి. పెట్రోల్‌పై 34 పైసలు, డీజిల్‌పై 32 పైసలు పెంచుతూ ప్రభుత్వ రంగ చమురు సంస్థలు గురువారం నిర్ణయించాయి. ప్రస్తుతం దేశ రాజధాని దిల్లీలో లీటర్ పెట్రోల్ ధర రూ.89.88 కి చేరగా.. లీటర్ డీజిల్ ధర రూ.80.27కి చేరింది. వరుసగా పది రోజుల్లో కలిపి దేశంలో లీటర్ పెట్రోల్‌పై రూ.2.93, డీజిల్‌పై రూ.3.14 చొప్పున పెరిగింది. ఇక ముంబయిలో లీటర్ పెట్రోల్ ధర రూ.96.34, డీజిల్ ధర రూ.87.32గా నమోదైంది. హైదరాబాద్‌లో లీటర్ పెట్రోల్ ధర రూ.93.64గా, డీజిల్ ధర రూ.87.52గా నమోదైంది. కాగా ఇప్పటికే రాజస్థాన్ రాష్ట్రంలోని శ్రీగంగా నగర్‌లో లీటర్ సాధారణ పెట్రోల్ రికార్డు స్థాయిలో రూ.100 మార్కును చేరుకున్న విషయం తెలిసిందే. దీంతో రాజస్థాన్ పెట్రోల్ డీలర్ల సంఘం ఆందోళన వ్యక్తం చేస్తోంది. వరుసగా పెట్రో



ధరల పెంపుతో దేశవ్యాప్తంగా కూడా నిరసనలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు ప్రధాని మోదీ మాత్రం పెట్రో ధరల పెరుగుదల గత ప్రభుత్వాల పాపమేనని ధ్వజమెత్తారు. బుధవారం తమిళనాట పలు ప్రాజెక్టుల ప్రారంభోత్సవం సందర్భంగా మాట్లాడిన మోదీ.. గత ప్రభుత్వాలు ఇంధన దిగుమతులను తగ్గించడంపై దృష్టి పెట్టకపోవడం వల్లే ఈ పరిస్థితి దాపురించిందని ఆరోపించారు.

## శార్దూల్ స్థానంలో సీనియర్ సీమర్ జట్టులోకి



**న్యూఢిల్లీ:** ఇంగ్లండ్‌తో చివరి రెండు టెస్టుల్లో తలపడే భారత జట్టులో సెలక్టర్లు ఒకే ఒక మార్పు చేశారు. అహ్మదాబాద్‌లో జరిగే ఈ మ్యాచ్‌లలో శార్దుల్ ఠాకూర్ స్థానంలో సీనియర్ సీమర్ ఉమేశ్‌యాదవ్‌ను ఎంపిక చేశారు. అయితే ఉమేశ్‌ను తీసుకున్నప్పటికీ మ్యాచ్‌కు ముందే అతను తన ఫిట్‌నెస్ నిరూపించుకోవాల్సి వుంటుంది. షమీ వంద శాతం ఫిట్‌గా లేకపోవడంతో అతన్ని ఎంపిక చేయలేదు. కాగా ఆస్ట్రేలియా పర్యటనలో భాగంగా రెండో టెస్ట్‌లో ఉమేష్ యాదవ్ గాయపడిన విషయం తెలిసిందే. కాలికి గాయం కావడంతో స్వదేశానికి తిరిగి వచ్చాడు. ఇక ఆసీస్ టూర్‌లో రెండు టెస్టులాడిన ఉమేశ్ నాలుగు వికెట్లు పడగొట్టి సత్తా చాటాడు. ఇదిలా ఉంటే.. టీమిండియా నుంచి రిలీజ్ అయిన శార్దూల్ ఠాకూర్ విజయ్ హజారే ట్రోఫీలో ఆడనున్నాడు.

# రేపు అంతర్వేదికి సీఎం వైఎస్ జగన్

### కొత్త రథానికి ప్రారంభోత్సవం ఏర్పాట్లు పరిశీలించిన అధికారులు

**కాకినాడ సిటీ:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శుక్రవారం జిల్లా పర్యటనకు వస్తున్నారు. ఉదయం 10.40 గంటలకు హెలికాప్టర్‌లో బయలుదేరి 11.20 గంటలకు అంతర్వేది ఫిషింగ్ హార్బర్ వద్ద హెలిప్యాడ్‌కు చేరుకుంటారు. 11.30 నుంచి 11.35 గంటల వరకూ శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయ రాజగోపురం వద్దకు చేరుకుంటారు. 11.35 నుంచి 11.45 గంటల వరకూ శ్రీలక్ష్మీనరసింహస్వామి దర్శనం, అర్చన, మంత్రపుష్పం సమర్పణ కార్యక్రమాలను సీఎం నిర్వహిస్తారు. 11.45 నుంచి 11.50 గంటల వరకూ రాజ్యలక్ష్మి అమ్మవారిని దర్శించుకుంటారు. 11.50 గంటలకు వేద పండితుల నుంచి ఆశీర్వచనం, శేషవస్త్రం, ప్రసాదం స్వీకరిస్తారు. 12 గంటలకు శ్రీలక్ష్మీనరసింహస్వామి రథాన్ని సందర్శించి ప్రారంభిస్తారు. 12.35 గంటలకు హెలికాప్టర్‌లో బయలుదేరి తాడేపల్లి వెళతారు. హెలిప్యాడ్ పనుల పరిశీలన. పల్లిపాలెం మినీ ఫిషింగ్ హార్బర్‌లో హెలిప్యాడ్ నిర్మాణ పనులను జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మీ, జాయింట్ కలెక్టర జి.లక్ష్మీశ బుధవారం పరిశీలించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అంతర్వేది పర్యటనకు వచ్చే అవకాశం ఉన్న దృష్ట్యా ముందస్తు చర్యల్లో భాగంగా ఈ హెలిప్యాడ్ ఏర్పాటు చేస్తున్నారు. ఫిషింగ్ హార్బర్ వద్ద, పరిసరాల్లో తీసుకోవాల్సిన భద్రతా ఏర్పాట్లపై డీఎస్పీ మాధవరెడ్డి, సబ్ కలెక్టర్ హిమాన్షు కౌశిక్, ఇతర అధికారులతో సమీక్షించారు. పెట్రోలింగ్‌కు నాలుగు ఇంజిన్ బోట్లు సిద్ధం చేయాలని ఫిషరీస్ జేడీ పీవీ సత్యనారాయణకు ఎస్పీ సూచించారు. ముఖ్యమంత్రి కాన్వాయ్ వెళ్లే మార్గంలోని ప్రధాన కూడళ్లలో కచ్చితంగా బ్యారికేడ్లు ఏర్పాటు చేయాలని ప్రత్యేక భద్రతా సిబ్బంది కోరారు. ఆలయంలో స్వామివారి దర్శనానికి వెళ్లే మార్గం, రథం వద్ద కార్యక్రమాలపై కూడా దేవస్థానం అధికారులు, ఆలయ అర్చకులతో ఎస్పీ, జేసీ సమీక్షించారు. సంబంధింత అంశాలను దేవదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ విజయరాజు, అసిస్టెంట్ కమిషనర్ భద్రాజీ, ప్రధానార్చకుడు పాణింగిపల్లి శ్రీనివాస్ కిరణ్, స్థానాచార్య వింజమూరి రామ రంగాచార్యులు వివరించారు. ఇదిలా ఉండగా తుది దశకు చేరుకున్న ఉత్సవాల ఏర్పాట్లపై జేసీ లక్ష్మీశ వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. స్వామి సన్నిధిలో సివిల్ సప్లయిస్ జిల్లా మేనేజర్ లక్ష్మీరెడ్డి పూజలు నిర్వహించారు. మంత్రి వేణు సందర్శన అంతర్వేది లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి



చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ సందర్శించారు. శుక్రవారం నుంచి ప్రారంభం కానున్న స్వామి కల్యాణోత్సవాల ఏర్పాట్లపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.

## ప్రెగ్నెన్సీకి ఎంత వెయిట్ ఉండాలి?



మేడం! నా వయసు 21 ఏళ్లు. ఎత్తు 5.5, బరువు 95 కిలోలు. నాకు ఎనిమిది నెలల కిందట పెళ్లయింది. ఇంకా ప్రెగ్నెన్సీ రాలేదు. మా వాళ్లు నన్ను చాలా ప్రెషర్ చేస్తున్నారు. నేను, మావారు ప్రెగ్నెన్సీకి అన్ని విధాలా ట్రై చేస్తున్నాం. అయినా ఫలితం కనిపించడం లేదు. నేను ఎక్కువ వెయిట్ ఉండటం వల్లనే ప్రెగ్నెన్సీ రావడం లేదా? ప్రెగ్నెన్సీకి ఎంత వెయిట్ ఉండాలో చెప్పండి.. ప్లీజ్.అంజు సీపాన (ఈ-మెయిల్)నీ ఎత్తుకి, నువ్వు 57%--%61 కేజీల మధ్య బరువు ఉండాలి. కాని నువ్వు 95 కేజీలు ఉన్నావు అంటే నువ్వు దాదాపుగా 35కేజీల అధిక బరువు ఉన్నావు. నీకు పీరియడ్స్ సక్రమంగా వస్తున్నాయా? రావట్లేదా అనేది తెలియజేయలేదు. నీ వయస్సు ఇప్పుడు 21 సంవత్సరాలు మాత్రమే. నువ్వు ఉన్న పరిస్థితుల్లో నీకు ప్రెగ్నెన్సీ కంటే ఆరోగ్యంగా ఉండటానికి, ప్రెగ్నెన్సీ రావాలన్నా, అందులో కాంప్లికేషన్స్ లేకుండా ఉండాలన్నా బరువు తగ్గడమే ప్రధానం. అధిక బరువు వల్ల హార్మోన్ల సమస్యలు, థైరాయిడ్ సమస్యలు, అండం సరిగ్గా పెరగకపోవడం వంటి సమస్యల వల్ల గర్భం రాకపోవచ్చు.మొదట నువ్వు ఒకసారి గైనకాలజిస్ట్‌ను సంప్రదించి అధిక బరువు వల్ల థైరాయిడ్ వంటి ఇంకా ఇతర ఆరోగ్య సమస్యలు ఉన్నాయా అని తెలుసుకోవడానికి రక్తపరీక్షలు, స్కానింగ్ చేయించుకుని కడుపులో ఏమైనా సమస్యలు ఉన్నాయా, గర్భాశయంలో సమస్యలు, అండాశయంలో సిస్ట్‌లు, నీటి బుడగలు (పీసీఓడీ) వంటి సమస్యలు, అండం పెరుగుతుందా లేదా అనే విషయాలను తెలుసుకోవడం మంచిది. ఆహారంలో అన్నం వంటి కార్బోహైడ్రేట్లు, స్వీట్లు, నూనె వస్తువులు, జంక్‌ఫుడ్‌లు బాగా తగ్గించి వీలైతే న్యూట్రీషనిస్ట్ పర్యవేక్షణలో ఆహార నియమాలను పాటిస్తూ, యోగా, వాకింగ్, ఏరోబిక్ వ్యాయామాలు సక్రమంగా కొన్ని నెలల పాటు చేయడం వల్ల బరువు తగ్గి, అలాగే ఇతర ఆరోగ్య సమస్యలు ఉంటే వాటి చికిత్స తీసుకుని, తర్వాత గర్భం గురించి ఆలోచించడం మంచిది. బరువు తగ్గడం వల్ల హార్మోన్లు సక్రమంగా విడుదల అయ్యి, అండం పెరిగి, ఎటువంటి చికిత్స లేకుండానే 80%--%90 శాతం మందిలో ప్రెగ్నెన్సీ వస్తుంది.మిగతా 10% %20శాతం మందిలో మందులతో ప్రెగ్నెన్సీ రావడానికి చికిత్స అవసరం పడవచ్చు. కాబట్టి నువ్వు ఉన్న 35కేజీలు అధిక బరువును తగ్గించడానికి ప్రయత్నం చెయ్యాలి. అందులో కనీసం 25కేజీల బరువన్నా తగ్గితే, నీకు ప్రెగ్నెన్సీ వచ్చే అవకాశాలు పెరుగుతాయి. అధికబరువు మీద గర్భం వచ్చినా, చాలామందిలో హార్మోన్ల అసమతుల్యత వల్ల అబార్షన్లు అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. అంతేకాకుండా గర్భం సమయంలో ఇంకా బరువు పెరగడం వల్ల బీపీ, షుగర్ పెరిగి వాటివల్ల కాంప్లికేషన్స్ పెరగడం, నెలలు నిండకుండా కాన్పు అవ్వడం, కాన్పు సమయంలో సమస్యలు, తల్లి ప్రాణానికే ముప్పు వాటిల్లే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. కాబట్టి నీ వయసు చాలా చిన్నదే, ప్రెగ్నెన్సీ కంటే ముందు బరువు తగ్గడం పైన శ్రద్ధ పెట్టడం మంచిది.వా

## తుది విడతలో 553 సర్పంచ్ పదవులు ఏకగ్రీవం




**21న 2,744 సర్పంచ్ పదవులకే ఎన్నికలు.. పోటీలో 7,475 మంది**
**అధికారికంగా ప్రకటించిన రాష్ట్ర ఎన్నికల కమిషన్**

**పల్లెవెలుగు, అమరావతి:** చివరి విడతగా ఈనెల 21న జరగాల్సిన గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి 553 పంచాయతీ సర్పంచ్ పదవులు ఏకగ్రీవమైనట్టు రాష్ట్ర ఎన్నికల కమిషన్ అధికారికంగా ప్రకటించింది. తుది విడతలో జిల్లాల వారీగా ఏకగ్రీవమైన సర్పంచ్, వార్డు స్థానాల సంఖ్యతోపాటు మిగిలినచోట్ల ఎంతమంది అభ్యర్థులు పోటీలో ఉన్నారన్న వివరాలను బుధవారం రాష్ట్ర ఎన్నికల కమిషన్ విడుదల చేసింది. నాలుగో విడతలో మొత్తం 3,299 గ్రామ పంచాయతీల్లో ఎన్నికల నిర్వహణకు నోటిఫికేషన్లు జారీకాగా.. మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకు నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ పూర్తయింది. 553 పంచాయతీల్లో సర్పంచ్ పదవులు ఏకగ్రీవం అయ్యాయి. రెండు పంచాయతీల్లో సర్పంచ్ పదవులకు ఒక్కరు కూడా నామినేషన్ దాఖలు చేయలేదు. దీంతో మిగిలిన 2,744 చోట్ల సర్పంచ్ స్థానాలకు ఈ నెల 21వ తేదీన చివరి పంచాయతీ ఎన్నికల పోలింగ్ జరగనుంది. మొత్తం 7,475 మంది అభ్యర్థులు సర్పంచ్ పదవులకు పోటీలో ఉన్నారు. చివరి విడత ఎన్నికలు జరిగే పంచాయతీల్లో 33,435 వార్డులున్నాయి. వీటిలో 10,921 వార్డులు ఏకగ్రీవమయ్యాయి. 22,422 వార్డుల్లో ఈ నెల 21న జరగనున్న ఎన్నికల బరిలో 49,083 మంది పోటీలో ఉన్నారు. మిగిలిన 92 వార్డులకు నామినేషన్లు దాఖలు కాలేదు.

## ఫ్లాట్‌గా కొనసాగుతున్న స్టాక్‌మార్కెట్

**స్వల్ప లాభాలతో ఫ్లాట్ గా సూచీలు**

**పల్లెవెలుగు, ముంబై:** దేశీయ మార్కెట్లు ఫ్లాట్‌గా ట్రేడ్ అవుతున్నాయి. వీక్లీ ఆప్షన్స్ ఎక్స్‌పైరీ ఉండటంతో ఇన్వెస్టర్లు అప్రమత్తత కారణంగా ప్రస్తుతం సెన్సెక్స్ 28 పాయింట్ల లాభంతో 51727 వద్ద నిఫ్టీ 24 పాయింట్ల లాభంతో 15233 కొనసాగుతోన్నాయి. బ్యాంకింగ్, ఆటో స్టాక్స్ మాత్రం అమ్మకాల ఒత్తిడి కనిపిస్తోంది. మరోవైపు ఆయిల్ అండ్ గ్యాస్, మెటల్స్, ఐటీ, పీఎస్ఈ కొనుగోళ్ల ధోరణి నెలకొంది. ఎస్‌బీఐ, రిలయన్స్ ఇండస్ట్రీస్, గెయిల్, ఓఎన్‌జీసీ , పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఐఓసీ, ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్‌లాభంతోనూ ఐసీఐసీఐ బ్యాంక్, కోటక్ మహీంద్రా, ఎంఅండ్ఎం, హెచ్‌డీఎఫ్‌సీ, బజాజ్ ఫైనాన్స్ నష్టంతో ఉన్నాయి.

# అమెరికా మరింత నాగరికం కాబోతోందా?

### ప్రజాస్వామ్యానికి ప్రతిరూపాలు : యు.ఎస్. సభల మహిళా సభ్యులు

**అమెరికా:** యు.ఎస్. ప్రతినిధుల సభలోకి కొత్తగా తొమ్మిదిమంది మహిళా ఫెమినిస్టులు వచ్చారు! ఇప్పటికే సభలో స్పీకర్ మహిళ. ఆమె కూడా ఫెమినిస్టే. రెండు సభల్లోనూ (ఇంకోటి సెనెట్) మహిళలకు మద్దతుగా ఉండే ‘ప్రథమ మహిళ’ కూడా ఫెమినిస్టే. ఉపాధ్యక్షురాలు స్త్రీవాది. వీళ్లందరి శక్తి యుక్తులతో అమెరికా మరింత నాగరికం కాబోతోందా? ‘గాడ్స్ ఓన్ కంట్రీ’ అని మనం కేరళను అంటున్నట్లుగా.. యూఎస్ ‘బ్లాక్స్ ఓన్ కంట్రీ’ అన్నంతగా సెన్సివిలైజ్ (సహజాతీయకరణ) చెందబోతోందా? యు.ఎస్. ప్రతినిధుల సభలో ప్రస్తుతం 119 మంది మహిళా సభ్యులు ఉన్నారు. వారిలో కొత్తగా ఈ ఏడాది జనవరిలో సభలోకి అడుగుపెట్టిన వారిలో తొమ్మిది మంది స్త్రీవాదులే కావడం ఇప్పుడొక విశేషం అయింది. సాధారణంగా ప్రతి మహిళా స్త్రీవాదిగానే ఉంటారు. స్త్రీల సమస్యల్ని ఆలోచించి పరిష్కారాల కోసం మార్గాలను అన్వేషించేవారు, అవసరమైతే పోరాడే వారే స్త్రీవాదులు. అయితే ఈ తొమ్మిది మంది మరింత శక్తిమంతమైన వారు. ప్రత్యక్షంగా పోరులో పాల్గొన్నవారు. అవసరం అయితే ప్రథమ మహిళను, సభ స్పీకర్, ఉపాధ్యక్షురాలినీ ప్రభావితం చేయగలిగినవారు. ఏకాభిప్రాయాన్ని కూడగట్టుకోగలిగినవారు. చట్టాలను చేయించగలిగినవారు. నికేమా విలియం, కోరీ బుష్, మ్యారీ న్యూమేన్, మ్యారిలిన్ స్ట్రిక్‌ల్యాండ్, తెరిసా లేజర్, శారా జాకబ్స్, క్యాథీ మ్యానింగ్, డొబోరా రాస్, కొరొలీన్.. ఆ తొమ్మిది మంది శక్తి స్వరూపిణులు. మన భాషలో ‘నవ దుర్గ’లు. వీళ్లంతా కూడా డెమోక్రాటిక్ పార్టీకి చెందినవారే. స్పీకర్ నాన్సీ పెలోసీ డెమోక్రాటిక్ పార్టీనే. ప్రథమ మహిళ జిల్ బైడెన్, ఉపాధ్యక్షురాలు





కమలా హ్యారిస్ ఎలాగూ అదే పార్టీ. పై తొమ్మిది మందిలో నలుగురు ‘ఉమెన్ ఆఫ్ కలర్’. అంటే నాన్-అమెరికన్‌లు. ఈ తొమ్మిది మందిలో ప్రతి ఒక్కరికీ ఒక పోరాట నేపథ్యం ఉంది. ఆ నేపథ్యం ఇప్పుడు అమెరికా కొత్త ప్రభుత్వ పాలనలో.. స్త్రీ సంక్షేమం కోసం, నల్లజాతి ప్రజలతో సమభావన కోసం వీరు ప్రతిపాదించే విధానాలు సత్ఫలితాలను ఇచ్చే అవకాశాలు తప్పకుండా ఉంటాయి. నికేమా విలియమ్స్‌నే తీసుకోండి. సభలో ఎవరి పదవీకాలం అయినా రెండేళ్లు కనుక ఈ రెండేళ్లలోనూ నికేమా అనేక ఆశ్చర్యాలను చేయబోతున్నారనే అనిపిస్తోంది. సభలోకి రాకముందు జార్జియా స్టేట్ సెనెటర్‌గా ఉన్నప్పుడు ఎన్నికలలో అక్రమాలకు వ్యతిరేకంగా ప్రదర్శన జరిపి అరెస్ట్ అయ్యారు. కోరీ బుష్, మ్యారీ న్యూమేన్ తమ పురుష ప్రత్యర్థుల్ని ఓడించి సభలోకి అడుగుపెట్టినవారు. అదొక ఘన విజయం. నిజమైన జాతీయ భావన అంటే అన్ని జాతుల్ని కలుపుకుని వెళ్లడం అని ఈ ఇద్దరూ తమ ప్రసంగాలతో మెప్పించారు. కొత్తగా సభలోకి వచ్చిన ఈ తొమ్మిది మందిలో విలియమ్స్‌తో పాటు కోరీ బుష్, మ్యారిలీన్ స్టిక్‌ల్యాండ్, థెరెసా లేజర్ ‘నాన్%--%అమెరికన్’లు. ‘బ్లాక్ లైవ్జ్ మేటర్’ కార్యకర్తలు. శారా జాకబ్స్ స్త్రీ శిశు సంక్షేమ చట్టాల చట్టాలకు అవసరమైన సవరణలు సూచించగలరు. క్యాథీ మ్యానింగ్ స్కూళ్ల సంస్కరణ వాది. డెబోరా రాస్ మానవ హక్కుల న్యాయవాది. కరోలిన్ ఆర్థిక వ్యవహారాల నిపుణురాలు. ఈ నైపుణ్యాలు, పోరాట పటిమలు అన్నీ యూఎస్ ప్రతినిధుల సభ ప్రో-ఉమెన్ నిర్ణయాలు తీసుకునేలా చేయ గలిగినవే. ఈ స్త్రీవాదులకు ఎలాగూ మిగతా మహిళా సభ్యుల మద్దతు ఉంటుంది. అంటే.. మనమొక సమభావన కలిగిన సరికొత్త ఆమెరికా ను, ఆ కొత్త వెలుగులో సరికొత్త ప్రపంచాన్ని చూడబోతున్నామనే.ప్రధాన వార్తలు

# పోస్కోతో సీఎం జగన్ చీకటి ఒప్పందం!

## కడప టిడిపి ఇన్చార్జి అమీర్ బాబు





**పల్లెవెలుగు, కడప బ్యూరో :** పోస్కో వారితో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి చీకటి ఒప్పందం కుదుర్చుకున్నారని కడప నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ ఇన్చార్జి అమీర్ బాబు ఆరోపించారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఆపాలని విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు , కలిసి పోరాడుదాం – కలిసి కాపాడుకుందాం అని నినదీస్తూ గురువారం కడపలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా అమీర్ బాబు విలేకరులతో మాట్లాడుతూ విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేటీకరణ చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం మరియు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తున్నాయని విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను తెలుగుదేశం పార్టీ మరియు ఆంధ్ర ప్రజలు ఒప్పుకోరని తమ ప్రాణాలు అడ్డుపెట్టి అయినా ప్రైవేటీకరణను అడ్డుకుంటామన్నారు. కరోనా మహమ్మారి కి భయపడి ప్రజలందరూ లాక్డౌన్ సమయంలో తమ ఇళ్లలోనే ఉంటే ఆ సమయంలో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పోస్కో వారితో చీకటి ఒప్పందం కుదుర్చుకున్నారని అన్నారు. ఎంతోమంది ప్రాణ త్యాగాల ఫలితం ఈ విశాఖ ఉక్కు అని అటువంటి విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేటీకరణ చేసే దిశలో సీఎం జగన్ మోహన్ రెడ్డి కేంద్ర ప్రభుత్వాలు ప్రయత్నిస్తున్నాయని అన్నారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రజా వ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటున్నారని దానికి పంచాయతీ ఎన్నికల్లో వచ్చిన ఫలితాలే నిదర్శనం అని అన్నారు.

## మందలూరు గ్రామ అభివృద్ధికి కృషి చేస్తా... ఎమ్మెల్యే గంగుల

**పల్లెవెలుగు, రుద్రవరం:** మందలూరు గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు తనవంతు కృషి చేస్తానని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి తెలిపారు. మందలూరు గ్రామంలో గ్రామస్తులు దస్తగిరి స్వామి కి మొక్కుబడి కార్యక్రమంలో గురువారం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా దస్తగిరి స్వామి కి ఎమ్మెల్యే గంగుల ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలో లో ఏర్పాటు చేసిన విందు కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నిక లలో తమ మీద నమ్మకం ఉంచి వైసిపి బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి సగిలి నిర్మలను గ్రామస్తులు గెలిపించినందుకు గ్రామ ప్రజలకు కృతజ్ఞ తలు తెలిపారు. రానున్న రోజుల్లో గ్రామాన్ని అభి వృద్ధి చేసి గ్రామ ప్రజలకు ఎటువంటి సమస్యలు తలెత్త కుండా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్ర మంలో వైసిపి నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.



## రాజకీయాలకు అతీతంగా గ్రామాభివద్ధికి కృషి చేయండి..





**పల్లెవెలుగు, నందికొట్కూరు:** నందికొట్కూరు నియోజకవర్గం లో టిడిపి మద్దతు దారులు 12 మంది సర్పంచులు స్థానిక సంస్థల ఎన్నికలలో సర్పంచి పోటీలో విజయకేతనం ఎగురవేశారు. గురువారం నంద్యాల పార్లమెంటు తెలుగుదేశం పార్టీ ఇంచార్జి మండ్ర శివానంద రెడ్డి ని కొణిదెల , జలకనురు, వడ్డే మాన్, కోనేటమ్మ పల్లి, ప్రాత కోట,అల్లూరు ,చింతలపల్లి గ్రామ పంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన సర్పంచి టిడిపి మద్దతు దారులు కొంగర నవీన్, కుర్వ ఎల్లస్వామి, బోయ రామచంద్రుడు, దామోదర్ రెడ్డి, పిట్టం శేషమ్మ ,చిన్న నాగ లక్ష్మయ్య, గని రమణమ్మలు అల్లూరు గ్రామంలో మర్యాద పూర్వకంగా కలసి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో తెలుగుదేశం ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలు గుర్తించి టిడిపి మద్దతు దారులను గెలిపించారన్నారు. వైసిపి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు అందించడంలో వైఫల్యం చెందిందన్నారు. రాష్ట్రంలో వైసీపీ అరాచక పాలనతో ప్రజలు విసుగెత్తి టిడిపి మద్దతు దారులకు పట్టం కట్టారన్నారు. ఇది ప్రజావిజయమన్నారు. ప్రజలు తెలుగుదేశం పార్టీ వైపు చూస్తున్నారని, సర్పంచి పదవిని చేపట్టిన టిడిపి మద్దతు దారులు గ్రామాభివద్ధికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో . నందికొట్కూరు నియోజకవర్గం టిడిపి నాయకులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గుండం రమణా రెడ్డి, ఓబుల్ రెడ్డి, వడ్డే మాన్ సత్యం రెడ్డి, ,పల్లె రఘునాథ్ రెడ్డి, పలుచాని మహేశ్వర రెడ్డి ,మహేష్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలి



**పల్లెవెలుగు, చెన్నూరు:** మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని ఆర్జెడి వెంకట కృష్ణారెడ్డి అన్నారు, గురువారం ఆయన మండలంలోని కొండపేట ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించేలా చూడాలని అక్కడి ప్రధాన ఉపాధ్యా యులకు సూచించారు, అలాగే జగనన్న గోరుముద్ద, మధ్యాహ్న భోజనం, జగనన్న విద్యా కానుక సక్రమంగా అందుతున్నాయా లేవా అంటూ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు, విద్యార్థుల హాజరు సక్రమంగా ఉండే విధంగా చర్యలు చేపట్టాలని, అందుకు ఉపాధ్యాయులు చొరవ తీసుకోవాలని ఆయన అన్నారు, పాఠశాలలోని మరుగుదొడ్ల శుభ్రతపై విద్యార్థుల తల్లిదండ్రుల కమిటీ ఏర్పాటు చేసి ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాల ల లో సమయపాలన పాటించే విధంగా చూడాలన్నారు ప్రాథమిక పాఠశాలలో ఉదయం 8 గంటల నుండి 11: 30 గంటల నిమిషాల వరకు, అదేవిధంగా మధ్యాహ్నం 2 గంటల నుండి నాలుగు గంటల వరకు, ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఉదయం 8బీ 45 గంటల నుండి, 11:45 గంటల వరకు పనివేళలు నిర్వహించడం ఉంటుందని ఉపాధ్యాయులకు తెలియజేశారు, ఐ ఎం ఎం ఎస్ యాప్ నందు విద్యార్థులకు సంబంధించిన మధ్యాహ్న భోజనం హాజరు వివరాలు నమోదు చేయాలని ఆయన ఉపాధ్యాయులకు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి జి, లీలమ్మ, ప్రధానోపాధ్యా యురాలు ఉమా మహేశ్వరి పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీలు అభివృద్ధి ధ్యేయంగా పని చేయాలి



**పల్లెవెలుగు, చిట్వేలు:** రైల్వేకోడూరు నియోజకవర్గంలో వైఎస్ఆర్సిపి సర్పంచ్ అభ యర్థులు విజయకేతనం నియోజకవర్గంలో 99 గ్రామపంచాయతీ స్థానాలకు గాను 90 స్థానాలు వైఎస్ఆర్సిపి సర్పంచ్ అభ్యర్థులు కైవసం నూతనంగా ఎన్నికైన సర్పంచ్ అభ్యర్థుల అభినందన సభ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు గారులినూతనంగా ఎన్నికైన సర్పంచ్ అభ్యర్థులకు అభినందనలు తెలిపిన ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు,అభ్యర్థుల గెలుపునకు సహకరించిన గ్రామ ప్రజలు, పెద్దలు, కార్యకర్తలు, పార్టీ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు .పంచాయతీ ఎన్నికలలో టీడీపీ పార్టీ మద్దతుదారులు డిపా జిట్లు గల్లంతు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న పార్టీ నాయకులు వైస్ ఎంపీపీ ధ్వజ రెడ్డి, కిషోర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సుకుమార్ రెడ్డి సుధాకర్ రాజు రమేష్,నాగేంద్ర, వై కోట నాగేంద్ర, అన్వర్ భాష, సాయి, పార్టీ నాయకులు, నూతనంగా ఎన్నికైన సర్పంచ్ అభ్యర్థులు.

# ఆదరించండి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా

## సర్పంచ్ అభ్యర్థి మాల గుడిసె వనజ

**పల్లెవెలుగు, ఆస్పరి :** రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం సహకారంతో ఆస్పరి మేజర్ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసిన మాల గుడిసె వనజ ను ప్రజలు ఆదరించి కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తే ఆస్పరి గ్రామాన్ని అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని అన్నారు .గురువారం సర్పంచ్ అభ్యర్థి మాల గుడిసే వనజ భర్త గుడిసె మహానంది గ్రామస్తులు వైసిపి నాయకులు కార్యకర్తలు అందరూ కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ఓటర్లతో మాట్లాడుతూ గ్రామంలో మౌలిక వసతులు కల్పనకు ప్రాధాన్యతనిచ్చి సమస్యలు లేని గ్రామం గా తీర్చిదిద్దుత అన్నారు. గ్రామం లో ఎంతో ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న పంచాయతీ ఎన్నికలలో తమ అమూల్యమైన ఓటు మంచి పరిపాలన కోసం కత్తెర గుర్తుకు ఓటు వెయ్యాలని గ్రామస్థులను కోరారు .గ్రామంలో లో పారిశుద్ధ్య సమస్యలను లేకుండా చేస్తాననిన్నారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం గ్రామస్తులు యువకులు ప్రోత్సాహంతో సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేశానన్నారు. గ్రామంలో ఉండే సమస్యలపై అవగాహన ఉందని తనను పెద్ద మనసుతో గ్రామస్తులు గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు .అలాగే తనతో పాటు వార్డు సభ్యులను గెలిపించాలని కోరారు .గ్రామస్తులు మంచి మనసుతో ఆలోచించి కత్తెర గుర్తు పై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని తెలిపారు.

## గువ్వల కుంట గ్రామ అభివృద్ధి ధ్యేయం,, సర్పంచ్ పులిచెర్ల మశమ్మ



**పల్లెవెలుగు ,ఆత్మకూరు:** కొత్తపల్లి మండల పరిధిలోని గువ్వల కుంట గ్రామంలో బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి వర్గీయులు సుధాకర్ రెడ్డి బలపరిచిన సర్పంచ్ పులిచెర్ల మశమ్మ విజయం సాధించారు. సర్పంచ్ అభ్యర్థులకు అభివృద్ధి పరంగా చూసుకుంటే నవర త్నాలు, రైతు భరోసా వంటివి వైసిపి అభ్యర్థులకు వరంగా మారాయి. సర్పంచ్ పులిచెర్ల మశమ్మ మాట్లాడుతూ ప్రజలకు ఎక్కువ సేవ చేయాలనే ఉద్దేశంతో సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసి ప్రజలకు మంచి సేవ చేయాలని రాష్ట్రంలోనే ఆదర్శ గ్రామంగా మా గ్రామ పంచాయతీ నిలబెట్టాలనే దృఢ సంకల్పంతో పని చేస్తానని తెలిపారు. గ్రామంలో ఉన్న పారిశుద్ధ , డ్రైనేజీ , నీటి సమస్య, వీధిలైట్లు సరఫరా లాంటి వాటిపై ప్రత్యేక శ్రద్ధ చూపించి గ్రామాభివృద్ధికి పాటుపడతానని తెలిపారు. బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి వర్గీయుడు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ మా సర్పంచ్ అభ్యర్థి 463 ఓట్ల మెజార్టీతో గెలిచామని ధీమా వ్యక్తం చేశారు.



## టీడీపీ అభ్యర్థిని గెలిపించండి..గ్రామ అభివృద్ధికి తోడ్పడండి

**పల్లెవెలుగు ,గోనెగండ్ల:** గోనెగండ్ల మండలంలోని వీరంపల్లి గ్రామంలో టీడీపీ నాయకులు సంజీవయ్య ఆచారి (స్వామి )మాట్లాడుతూ ఎమ్మిగనూరు టీడీపీ మాజీ ఎమ్మెల్యే జయనాగేశ్వర రెడ్డి, మాజీ రైల్వే శాఖ మంత్రి కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి లు బలపరిచిన తిప్పనూరు పంచాయితీ టీడీపీ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా వీరంపల్లి గ్రామానికి చెందిన బోయ శ్రీను భార్య చంద్రవతమ్మని గెలిపించాలని కోరారు.వీరంపల్లి, తిప్పనూరు బోదపాడు గ్రామాల్లో అభ్యర్థి చంద్రవతమ్మ తరుపున సంజీవయ్య ఆచారి స్వామి ఇంటింటికి ప్రచారం చేస్తూ ఓటర్లను అభ్యర్థిస్తూ కత్తెర గుర్తుకు ఓటేసి తిప్పనూరు పంచాయితీలో ఉన్న గ్రామాలను అభివృద్ధి చేసుకుందాంమని తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# అల్వాలలో జోరుగా ఎన్నికల ప్రచారం

## వంకాయ గుర్తుకే మన ఓటు



**పల్లెవెలుగు ,గోనెగండ్ల:** గోనెగండ్ల మండల పరిధిలోని అల్వాల గ్రామంలో టిడిపి సర్పంచ్ అభ్యర్థిగా బరిలో ఉన్న డాక్టర్ భాష.ఎమ్మిగనూరు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బి వి జయ నాగేశ్వర్రెడ్డి ఆశీస్సులతో సర్పంచ్ అభ్యర్థిగా బరిలో నిలిచిన అని డాక్టర్ భాష విలేకరులతో తెలిపారు. డాక్టర్ భాష ను గెలిపించాలని గ్రామాల్లో టిడిపి నాయకులు ఇంటి ఇంటికి విస్తృతంగా ప్రచారం ప్రారంభించారు. గ్రామానికి మౌలిక సౌకర్యాలు మంచినీరు, విద్యుత్, విద్య, వైద్యము, అన్ని విధాల గ్రామ ప్రజలకు అందేలా చేస్తామని గ్రామ ప్రజలు డాక్టర్ భాష ను భారీ మెజార్టీతో గెలుపొందాలని తన విజయం గ్రామ ప్రజలకు అంకితభావం చేయాలని అహర్నిశలు వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో ప్రచారానికి హాజరైన టిడిపి నాయకులు, ఆర్ అనంత రెడ్డి, డైవర్ నురా ,లడ్డు, ఓబ్లేస్, కిష్టన్న , దుబ్బ కాసిం, వీరన్న, గఫూర్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వైస్సార్సీపీ పార్టీ మద్దత్తుదారుల ప్రమాణస్వికారం





**పల్లెవెలుగు, బనగానపల్లె:** నియోజకవర్గాన్ని అగ్రస్థానాన నిలబెట్టిన ఎమ్మెల్యే కాటసా నిరామిరెడ్డి ఇచ్చిన మాటకు కట్టుబడే నైజం మన ఎమ్మెల్యే వ్యక్తిత్వానికి నిదర్శనం.ఆనాడు చెప్పిన విదంగా కష్టపడి పనిచేసిన కార్యకర్తలను నాయకులను రాజకీ యంగా నిలబెట్టి గెలిపిస్తాం అని చెప్పిన అమాటకు కట్టుబడి నియోజకవర్గంలో వున్న 102పంచా యతీ స్థాణాల్లో మెజారిటి స్థానాలు 88 స్థానాలు కైవసం చేసుకోవడం, అదేవిదంగా కొన్ని వందల నెంబర్లను గెలిపించుకోవడం జరిగింది.అందులో బాగంగా గ్రామస్వరాజ్యం దిశగా అడుగులు వెయ్యాలన్న గాంధీజి ఆశయాలకు అనుగుణంగా, అదే దిశగా అడుగులువెస్తున్న జగనన్న అడుగులో అడుగులు వేస్తూ బనగానపల్లె చెరిత్రలో ఎప్పుడు జరగనివిదంగా బనగానపల్లె మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ ను 10మంది మెంబర్స్ ను ఏకగ్రీవం చేసి కాటసాని రాజకీయా మార్కు చూపించడం జరిగింది. బనగానపల్లె నియోజకవర్గం మొత్తం పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తూ మరోపక్క నియోజకవర్గాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేస్తూ 102పంచాయతీలో 88 పంచాయతీలు గెలిపించుకొని ఆంధ్రప్రదేశ్ లో కర్నూలు జిల్లా లోని బనగానపల్లె నియోజకవర్గాన్ని రాష్ట్ర స్థాయిలో 2 స్థానంలో నిలబెట్టి నియోజకవర్గం ప్రజల మన్ననలు పొందుతున్న మా ఈ కార్యక్రమంలో ఈసారి ఎల్లమ్మ సర్పంచ్ మంది వార్డు నెంబర్ గ్రామ పంచాయతీ ఈఓ ఖలీల్ ఖలీల్ భాష తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ ప్రజలకు జీవితాంతం రుణపడి ఉంటా

### ఎమ్మెల్యే సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తా





**పల్లెవెలుగు, బనగానపల్లె :** మండలం గ్రామపంచాయతీ సర్పంచ్ గా తనపై నమ్మకం ఉంచి ప్రజలందరూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు వారి ఋణం తీర్చుకుంటానని నా గ్రామ ప్రజల సహకారం జీవితంతో మరచిపోలేని బనగానపల్లె సర్పంచ్ గా ఈసారి ఎల్లమ్మ తెలిపారు ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నవరత్నాల ద్వారా కుల మతం ప్రాంతం చూడకుండా స క్షేమం పథకాలు ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సహకారంతో ఒక క్రమశిక్షణ గా అందరికీ అందించడం జరిగిందని ఆమె చెప్పారు శత్రువులకు కూడా సీమంత హాని చేయకుండా అందరికీ అందించారు ఎమ్మెల్యే ఆశీర్వాదంతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తా గ్రామంలో లో అన్ని మౌలిక వసతులతో అభివృద్ధి చేస్తామని వైఎస్ఆర్ సీపీ నాయకులు మాజీ ఎంపీటీసీ ఎల్లయ్య పేర్కొన్నారు. మండలంలో ఎక్కడలేని విధంగా మహిళ అభివృద్ధి కోసం 42 మందికి కుట్టుమిషన్లు ప్రభుత్వం ద్వారా పంపిణీ చేసేందుకు కృషి చేస్తామన్నారు ఈసారి ఎల్లమ్మ మాట్లాడుతూ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి పథకం నడిపిస్తామని చెప్పారు ముఖ్యముగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు సహకార తమ ఎప్పటికీ మర్చిపోలేను అన్నారు ఎమ్మెల్యే ఆశీస్సులతో ప్రతి ఇంటికి ముందు సి సి రోడ్డు ఇంటికి కులాయి డ్రైనేజీ సమస్య వీధి వీధి దీపాల సమస్య గ్రామ ప్రజలకు ఎలా వేళ లా అందుబాటులో ఉండి ఇ ఎవరికి ఆపద వచ్చినా తక్షణమే ఆదుకూని పరిష్కరిస్తామని ఆమె చెప్పారు మన ప్రియతమ నేత ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి గ్రామాల అభివృద్ధి కోసం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేశారని వాటిని సక్రమంగా అమలు చేసి ప్రతి ఇంటికి అదే విధంగా కృషి చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు మాజీ ఎంపిటిసి ఎల్లయ్య సి వెంకటరమణ కుమార్ స్వామి మహమ్మద్ భాష దస్తగిరి మెట్టపల్లి తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి మద్దతుతో సర్పంచ్ అభ్యర్థిగా యశోధమ్మ



**పల్లెవెలుగు , గోనెగండ్ల:** గోనెగండ్ల మండలపరిదిలోని హెచ్ కైరవాడి గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి ని గెలిపించాలని వైసిపి నాయకులు బందే నవాజ్ బలపంచిన సర్పంచ్ అభ్యర్థి ఎస్ యశోధమ్మ ను గెలిపించాలని ఎమ్మిగనూరు నియోజకవర్గం వైఎస్ఆర్ సీపీ ఇంచార్జి ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి , ,బసి రెడ్డి లు వాడి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.అనంతరం ఆయన ఓటర్లతో మాట్లాడుతూ ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన ఎస్ యశోధమ్మను గెలిపిస్తే కైరవాడి గ్రామంలో అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని, గ్రామంలోని సీనియర్ నాయకుల సహకారంతో గ్రామంలో ఉన్న వివిధ రకాలైన సమస్యలను పరిష్కరిస్తూ ప్రజలందరికీ అందుబాటులో ఉంటుందని, ఆమెకు గ్రామంలోని వైసిపి నాయకులు అందరూ సహకరించి అత్యధిక మెజారిటీతో గెలిపించేందుకు కృషి చేయాలని ఆయన అన్నారు. అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్రంలో చేస్తున్న అభివృద్ధి పథకాలు ప్రజల అందరికీ ఏదో ఒక రూపంలో ప్రతి ఇంటికి చేరుతుందని ఆయన పేర్కొన్నారు. కావున గ్రామంలోని ప్రజలందరూ కూడా వైసిపి పార్టీ బలపరచిన ఎస్ యశోధమ్మ ను దీవించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.అనంతరం కైరవాడి వైసీపీ నాయకులు ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి ని పూలమాలలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# మహిళ స్పెషల్



## రెస్టారెంట్ల ఘుమఘుమలు



### భోజనప్రియులను ఆకర్షిస్తున్న వెరైటీ వంటకాలు - అందిస్తున్న హోటళ్లు

రోజూ తినే వంటకాలతో విసుగెత్తిన నగరవాసులకు వెరైటీ వంటకాలు అందుబాటులోకి వస్తున్నాయి. నచ్చిన మెచ్చిన ఫుడ్‌ను కడుపారా తినేలా రుచులు తయారవుతున్నాయి. ఇతర రాష్ట్రాల్లో లభించే వంటకాలతో పాటు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో పేరుపొందిన వంటకాలు సైతం ప్రత్యేకంగా లభిస్తున్నాయి. రోజూ ఇంట్లో తినే వంటకాలతో విసుగెత్తిన నగరవాసులు వీకెండ్స్‌లో నగరంలోని ఏదైనా హోటల్‌కు వెళ్లి తినడానికి ఇష్టపడుతున్నారు. దీంతో స్టార్‌హోటళ్లు నుంచి చిన్న హోటల్స్ వరకు భిన్న రుచులను సిద్ధం చేస్తున్నాయి. తక్కువ ధరల్లో కుటుంబసభ్యులంగా కలిసి ఎంజాయ్ చేస్తూ ఆరగించేలా ఏర్పాటు చేస్తున్నాయి. భోజనప్రియుల అభిరుచులకు తగినట్లుగా నగరంలోని పలు ప్రాంతాల్లో రెస్టారెంట్లు ఏర్పాటవుతున్నాయి. కళ్లు చెదిరే ఏర్పాట్లతో వాటికి ఆధునిక హంగులు అద్ది మరీ వంటకాలను అందిస్తున్నారు.


**కొత్త వంటకాలతో ఫుడ్ ఫెస్టివల్స్ :** ఒక్కో వంటకానికి ఒక్కొరకమైన ఆదరణ ఉంటుంది. ఎవరికి ఇష్టమైన వంటకాలను వారు తినేలా రెస్టారెంట్ల నిర్వాహకులు భోజనప్రియుల కోసం ప్రత్యేకంగా ఫుడ్ ఫెస్టివల్స్‌ను ఏర్పాటు చేసి ప్రత్యేక ప్యాకేజీలను అందిస్తున్నారు. అన్‌లిమిటెడ్ ఫుడ్ పేరుతో రాయితీలను ప్రకటించి మరీ భోజనప్రియులను ఆకర్షిస్తున్నారు. దీంతో నగరవాసులు కూడా వారంలో ఓ రోజు తమకు ఇష్టమైన రుచులను రుచి చూసేందుకు వెళుతున్నారు.

**భోజనప్రియులకోసం టేస్టీ ఫుడ్**


నాటుకోడి పులుసు, రొయ్యల వేపుడు, నెల్లూరు చేపల పులుసు, రాయలసీమ సంగతి, తెలంగాణ వంటకాలు ఇలా ఎన్నో రకాల పేర్లతో నగరంలోని రెస్టారెంట్లలో వంటకాలు లభ్యమవుతున్నాయి. ఇక ఇతర జిల్లాల నుంచి నగరరానికి నిత్యం వచ్చే ప్రజలు వారికి ఇష్టమైన రుచులను తినేందుకు మొగ్గుచూపుతున్నారు. మీరు కూడా ఓ రోజు మీకిష్టమై వంటకాలను రుచి చూసేందుకు బయలుదేరండి మరి.

- ఖాన్ స్పెషల్









ఎస్వీ రెస్టారెంట్, కర్నూలు

హోటల్ డీవీఆర్ మెన్సన్, కర్నూలు



# భారీగా తగ్గిన బంగారం ధర

**రూ.69వేల దిగువకు వెండి**



**దిల్లీ:** దేశీయ మార్కెట్లో పసిడి ధర దిగొస్తోంది. బుధవారం ఒక్క రోజే రూ. 717 తగ్గింది. దీంతో దేశ రాజధానిలో 10 గ్రాముల మేలిమి బంగారం ధర రూ. 46,102కి పడిపోయింది. క్రితం ట్రేడింగ్‌లో ఈ ధర రూ. 46,819గా ఉంది. ఇక వెండి కూడా పసిడి దారిలోనే పయనిస్తోంది. నేడు రూ. 1,274 తగ్గడంతో బులియన్ మార్కెట్లో కేజీ వెండి ధర రూ. 68,239 పలికింది. అంతర్జాతీయంగా బంగారం ధర తగ్గుముఖం పట్టడంతో పాటు దేశీయంగా నగల వ్యాపారులు, నాణేల తయారీదారుల నుంచి గిరాకీ లేకపోవడంతో దేశీయంగా ఈ లోహాల ధరలు పడిపోయినట్లు హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్ సీనియర్ అనలిస్ట్ తపన్ పటేల్ తెలిపారు. అంతర్జాతీయ మార్కెట్లో ఔన్సు బంగారం ధర 1,786 డాలర్లు, ఔన్సు వెండి ధర 27.10 డాలర్లుగా ఉంది. పసిడిపై కస్టమ్స్ సుంకం తగ్గిస్తూ కేంద్ర ప్రభుత్వం ఇటీవల బడ్జెట్‌లో ప్రకటించిన విషయం తెలిసిందే. ఆ తర్వాత నుంచి దేశంలో బంగారం ధర కాస్త దిగొచ్చింది.


# వైఎస్ హయాంలోని అధికారులతో షర్మిల భేటీ



**పాత తరం తెలంగాణ యోధుల చరిత్రపై అధ్యయనం**

**హైదరాబాద్,పల్లెవెలుగు :** తెలంగాణలో కొత్త పార్టీ పెట్టే ప్రయత్నాల్లో ఉన్న వైఎస్ షర్మిల.. ఆ దిశగా తన అడుగులు వేస్తూనే ఉన్నారు. అటు సన్నిహితులతోనూ, ఇటు తెలంగాణ సమస్యలపైన, పాలనపైన అవగాహన ఉన్న వ్యక్తులతోనూ సమావేశమై చర్చలు జరుపుతున్నారు. తన తండ్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సీఎంగా ఉన్నప్పుడు సీఎంవోలో అదనపు కార్యదర్శిగా పనిచేసిన మాజీ ఐఏఎస్ ప్రభాకర్‌రెడ్డి, సీఎసవోగా పనిచేసిన మాజీ ఐపీఎస్ ఉదయ్‌కుమార్‌తో బుధవారం లోట్‌సపాండ్‌లో షర్మిల భేటీ అయ్యారు. వైఎస్ హయాంలో వారి అనుభవాలను అడిగి తెలుసుకున్న ఆమె.. తాను పెట్టబోయే పార్టీ విషయంలో సహాయసహకారాలను అందించాలని కోరారు. పలు కుల సంఘాల నేతలు, వివిధ ప్రాంతా ల నుంచి వచ్చిన వైఎస్ అభిమానులనూ ఆమె కలిశారు. నల్లగొండ నేతలతో ఆత్మీయ సమావేశం నిర్వహించినప్పటి నుంచి నేతల రాకతో లోట్‌సపాండ్ కళకళలాడుతూనే ఉంది. ఇక తెలంగాణ పోరాట యోధు ల చరిత్రనూ షర్మిల బృందం అధ్యయనం చేస్తున్నట్లు సమాచారం. భీం రెడ్డి నర్సింహారెడ్డి, ధర్మభిక్షం వంటి పలువురు తెలంగాణ కమ్యూనిస్టు యోధులకు తగిన గుర్తింపు లేదని, నల్లగొండ జిల్లాలో ఏదైనా జాతీయ రహదారి, ప్రాజెక్టు.. మరో కట్టడానికో వారి పేర్లు పెట్టేలా భవిష్యత్తులో ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలన్న ఆలోచన కూడా చేస్తున్నట్లు చెబుతున్నారు. అలాగే తెలంగాణలో మరుగున పడ్డ యోధుల చరిత్రను వెలికితీసే ఆలోచన చేస్తున్నట్లు చెబుతున్నారు.

## 18 రాష్ట్రాల్లో మరణాల్లేవు




**కరోనాతో మరో 100 మంది మృతి: కేంద్రం**

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17:** దేశంలో 11,610 కరోనా కొత్త కేసులు నమోదవడంతో మొత్తం కేసుల సంఖ్య 1.09 కోట్లు దాటింది. వీటిలో క్రియాశీల(యాక్టివ్) కేసులు ప్రస్తుతం 1.36 లక్షలే ఉండగా, 1.06 కోట్లమంది కోలుకున్నారు. తాజాగా మరో 100 మంది కరోనాతో మృతి చెందడంతో మొత్తం మరణాల సంఖ్య 1.56 లక్షలకు చేరువైంది. గత 24 గంటల్లో మృతి చెందిన వంద మందిలో సగం మందికిపైగా మహారాష్ట్ర (39), కేరళ (18), తమిళనాడు(7) రాష్ట్రాలవారే.అయితే ఆంధ్రప్రదేశ్ సహా 18 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో కొవిడ్ కొత్త మరణాలు సంభవించలేదని కేంద్ర ఆరోగ్యశాఖ ప్రకటించింది. కరోనా వ్యాక్సినేషన్ డ్రైవ్‌లో భాగంగా బుధవారం నాటికి దాదాపు 91.86 లక్షల వ్యాక్సిన్ డోసులు ఇచ్చినట్లు తెలిపింది. కాగా, ముంబై పోలీసులు మాస్క్ ధరించని 15 లక్షల మంది నుంచి రూ.200 చొప్పున రూ.30 కోట్ల జరిమానా వసూలు చేశా రు. దక్షిణా ఫ్రికా, బ్రెజిల్ స్ట్రెయిన్లపై.. మన వ్యాక్సిన్లు ప్రభావం చూపవు భారత్ ఆమోదించిన రెండు వ్యాక్సిన్లకు దక్షిణాఫ్రికా, బ్రెజిల్ స్ట్రెయిన్లపై ప్రభావం చూపేటంతటి సామర్థ్యం ఉందని చెప్పలేమని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. యూకే స్ట్రెయిన్‌పై మాత్రం ఇవి ప్రభావం చూపుతాయని పేర్కొన్నారు. ఇక.. మంగళవారం దేశంలో తొలిసారిగా ఒక బ్రెజిల్ స్ట్రెయిన్ కేసు, నాలుగు దక్షిణాఫ్రికా స్ట్రెయిన్ కేసులు నమోదయ్యాయని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖ వెల్లడించింది. అలాగే, యూకే స్ట్రెయిన్ కేసుల సంఖ్య 187కు చేరుకుందని తెలిపింది. దీనిపై స్పందించిన శాస్త్రవేత్తలు.. దక్షిణాఫ్రికా, బ్రెజిల్ స్ట్రెయిన్లపై సమగ్ర అధ్యయనం జరగాల్సిన అవసరం ఉందన్నారు.

# అంతులేని జాప్యం

**ఐదేళ్లయినా ఇంకా నివేదికల స్థాయిలోనే అనంతపురం- అమరావతి గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వే**




**పల్లెవెలుగు,అమరావతి:** కోస్తా, రాయలసీమలను అనుసంధానించే అత్యంత కీలకమైన అనంతపురం- అమరా వతి గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ వే నిర్మాణం అడుగు ముందుకుపడటం లేదు. అయిదేళ్ల కిందట ప్రతిపాదించిన దీని నిర్మాణానికి కేంద్రం సహకరిస్తున్నా... ప్రతిపాదనలు మార్చుతు ండటంతో ఎడతెగని జాప్యం జరుగు తోంది. స్వరూపం మార్చినా అసలు ఇది ఉంటుందా, ఉండదా? ఉంటే ఎప్పు టికి పనులు ప్రారంభమవుతాయి అనే ప్రశ్నలకు ఇప్పట్లో సమాధానాలు దొరికేలా లేవు. దీని తరువాత ఇతర రాష్ట్రాల్లో ప్రతిపాదించిన పలుప్రాజెక్టుల నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నా.. ఈ రహ దారికి మాత్రం మోక్షం కలగటం లేదు.నాడు వద్దన్నదే.. మళ్లీ విస్తరణ! అనం తపురం నుంచి తాడిపత్రి, అవుకు, బనగానపల్లె, గిద్దలూరు, కంభం, వినుకొండ, నరసరావుపేట మీదగా గుంటూరు వరకు జాతీయ రహదారి–544డిని విస్తరించేందుకు ఇటీవల కేంద్రం ఆమోదించింది. దీనికి గతంలోనే ఎన్‌హెచ్ఏఐ టెండర్లు పిలిచింది. అనంత పురం ఎక్స్‌ప్రెస్‌వే మంజూరు కావడంతో వాటిని రద్దు చేసింది. ఇప్పుడు మళ్లీ ఆ రహదారి విస్తరణకు శ్రీకారం చుట్టారు.అనంత రహదారిపై సందేహాలుబెంగళూరు – మేదరమెట్ల ఎక్స్‌ప్రెస్‌వే, అనంతపురం – గుంటూరు జాతీయ రహదారి –544డి విస్తరణ తదితర పరిణామాలు చూస్తుంటే.. అనంతపురం ఎక్స్‌ప్రెస్ వే పట్టాలెక్కడం సందేహమేనని అధికారులు పేర్కొం టున్నారు. బెంగళూరు – విజయవాడ ఎక్స్‌ప్రెస్‌వేతోపాటు, అనంతపురం ఎక్స్‌ప్రెస్‌వే కూడా కొనసాగితే ఇబ్బంది ఉండదని, అయితే ఒకే ప్రాంతానికి ఇన్ని రహదారులు ఇచ్చేందుకు కేంద్రం అంగీకరించటం కష్టమని చెబుతున్నారు.

**ప్రతిపాదనలు మారుస్తూ..**

మూడు రాజధానుల ప్రతిపాదన వచ్చాక ఎక్స్‌ప్రెస్ వేను అమరావతి అవుటర్ రింగ్‌రోడ్‌లో కాకుండా చిలకలూరిపేట బైపాస్ వద్ద జాతీయ రహదారి–16లో కలిసేలా ప్రతిపాదించారు. దీన్ని జాతీయ రహదారుల సంస్థ (ఎన్‌హెచ్ఏఐ) ఆమోదించింది. దీంతో తొలుత అనుకున్న 384 కి.మీ.మార్గంలో 47 కి.మీ. తగ్గుతుంది. ఈ మేరకు డీపీఆర్ మార్చి ఇస్తే పని మొదలుపెడతామని ఎన్‌హెచ్ఏఐ చెప్పింది. రాష్ట్రం భూసే కరణకు రూ.100 కోట్లు కేటాయి ంచినా డీపీఆర్‌ల తయారీ, భూసేకరణ వేగవంతంపై దృష్టి పెట్టలేదు.తాజాగా రాష్ట్ర ప్రభుత్వం బెంగళూరుకు ఎక్స్‌ప్రెస్‌వే మంజూరు చేయాలని కోరింది. అనంతపురం జిల్లా కొడికొండ సమీపంలో జాతీయ రహదారి–44 వద్ద మొదలై పులివెందుల, మైదు కూరు మీదుగా ప్రకాశం జిల్లాలోని మేదరమెట్ల వద్ద జాతీయ రహదారి–16లో కలిసేలా ప్రతిపాదించింది. భూసేకరణ భారాన్ని కేంద్రమే భరించేలా భారత్‌మాల పరియోజన్ మొదటి దశలోనే దీన్ని చేర్చాలని కోరింది. ఇందుకోసం డీపీఆర్ సిద్ధం చేయాలని కేంద్ర ఉపరితల రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ఎన్‌హెచ్ఏఐ అధికారులను ఆదేశి ంచారు.

**అమరావతి:** రాజధాని అమరావతి నుంచి రాయలసీమ జిల్లాలకు తక్కువ సమయంలో రాకపోకలు సాగించేందుకు వీలుగా మలుపులు లేని అనంతపురం–అమరావతి ఆరు వరుసల యాక్సెస్ కంట్రోల్ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ వే నిర్మించాలని 2016లో ప్రతిపాదించారు. కడప, కర్నూలుల నుంచి నాలుగు వరసల ఫీడర్ ఎక్స్‌ప్రెస్ వేలు నిర్మించి దీనికి కలపాలని పేర్కొన్నారు. రూ.27 వేల కోట్ల వ్యయమయ్యే ఈ ప్రాజెక్టును 2017–18లో భారతమాల పరియోజన్ గ్రాండ్ ఛాలెంజ్ కింద కేంద్రం ఆమోదించింది. జాతీయ రహదారి–544 ఎఫ్‌గా నంబరు కూడా కేటాయించింది. అనంతపురం జిల్లా రాప్తాడు మండలంలో జాతీయ రహదారి–44 నుంచి గుంటూరు జిల్లాలోని అమరావతి రింగ్‌రోడ్‌లో కలిసేలా 384 కి.మీ. రహదారిని 19 ప్యాకేజీలుగా నిర్మించాలి. అంతా సిద్ధమయ్యాక భూసేకరణ సమస్య ఎదురైంది. విభజనతో ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నామని, కేంద్రమే ఈ ఖర్చు భరించాలని రాష్ట్రం కోరింది. దీంతో చాలారోజులపాటు పెండింగ్ పడింది. చివరికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెరి సగం భరించేందుకు అంగీకారం కుదిరింది. దాదాపు 15 ప్యాకేజీల డ్రాఫ్ట్ డీపీఆర్‌లు సైతం సిద్ధమయ్యాయి. భూసేకరణ కోసం ప్రత్యేక యూనిట్లు ఏర్పాటయ్యాయి. తరువాత అనంతపురం–అమరావతి మధ్య ఆరు వరుసల్ని నాలుగుకు కుదించారు. కర్నూలు, కడపల నుంచి ఫీడర్ ఎక్స్‌ప్రెస్‌వేలను రెండో దశలో నిర్మించాలనుకున్నారు. వ్యయం రూ.20 వేల కోట్లకు తగ్గించారు. రాజధానిగా అమరావతి ఉన్నా, విశాఖ పట్నమైనా.. రాయలసీమ నుంచి ఈ ప్రాంతానికి రావాలంటే విజయవాడ వరకు నేరుగా మలుపుల్లేని ఎక్స్‌ప్రెస్‌వే ఉంటే రెండు గంటల ప్రయాణ సమయం ఆదా అవుతుంది. ప్రయాణానికి సౌలభ్యంగానూ ఉంటుంది. ఈ ఉద్దేశంతోనే అనంతపురం– అమరావతి ఆరు వరుసల రహదారిని కడప, కర్నూలు ఫీడర్ రోడ్లతో కలిపి ప్రతిపాదించారు. ఇది పూర్తయితే చిత్తూరు మినహా మూడు సీమ జిల్లాలకు.. కోస్తా నడిబొడ్డునన్ను విజయవాడ వరకు మెరుగైన రహదారి సమకూరుతుంది. మూడు రాజధానుల ప్రతిపాదనతో అమరావతి అవుటర్ రింగ్ రోడ్డు అటకెక్కింది. అనంతపురం నుంచి చిలకలూరిపేట బైపాస్ వరకు చాలు అనటంతో సుమారు 70 కిలోమీటర్ల దిగువనే ఎన్‌హెచ్–16లో కలుస్తుంది. ఇది కాకుండా బెంగళూరు– మేదరమెట్ల ఎక్స్‌ప్రెస్‌వే మంజూరు చేస్తే ఏకంగా 122 కి.మీ. కుదించుకుపోతుంది. ఈ మేరకు ఎన్‌హెచ్–16 పైనే ప్రయాణించి విజయవాడకు చేరుకోవాలి. ఇప్పటికే విపరీతమైన రద్దీతో ఉండే ఈ జాతీయ రహదారికి రాయలసీమ నుంచి కొత్తగా వచ్చే మార్గాన్ని సైతం అంత దిగువన కలిపితే రద్దీ మరింత పెరుగుతుంది. కోస్తాకు తుపాన్ల ప్రభావం అధికం. అలాంటి సమ యంలో సమాంతరంగా మరో జాతీయ రహదారి ఉండటం మేలు. అమరావతి ఓఆ ర్ఆర్ ఉన్నా, లేకున్నా అనంతపురం ఎక్స్‌ప్రెస్‌వేను నేరుగా విజ యవాడ సమీప ప్రాంతానికి అనుసంధా నిస్తేనే ఉపయో గకరమని రవాణారంగ నిపు ణులు చెబుతున్నారు. ఉత్తరప్రదేశ్ దూకుడు నాలుగు వరుసలు, ఆరు వరుసల జాతీయ రహదారులను కాదని.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మరింత వేగంగా గమ్యాన్ని చేరుకోవటానికి యాక్సెస్ కంట్రోల్ గ్రీన్‌ల్డ్ ఎక్స్‌ప్రెస్‌వేల నిర్మాణంపై దృష్టి పెడుతున్నాయి. ఉత్తరప్రదేశ్ రాష్ట్రమైతే ఏకంగా ఎక్స్‌ప్రెస్ వేస్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ అథారిటీనే ఏర్పాటు చేసింది.ఆగ్రా–లక్నో మధ్య 302 కి.మీ.పొడవైన ఆరు వరసల రహదారి నిర్మాణాన్ని 2015లో రూ.11,526 కోట్ల వ్యయంతో ప్రారంభించి 2016 నవంబర్ నాటికే పూర్తి చేసింది.పూర్వాంచల్ ఎక్స్‌ప్రెస్‌వే పేరిట లక్నో–ఘాజీపూర్ మధ్య రూ.23,349 కోట్ల వ్యయంతో 340 కి.మీ. పొడవున ఆరు వరుసల రహదారి 2016లో మంజూరైంది. ఈ ఏడాది చివరికి నిర్మాణం పూర్తవుతుంది. గోరఖ్ పూర్ లింక్ ఎక్స్‌ప్రెస్‌వే పేరుతో గోరఖ్ పూర్ నుంచి అజాంఘర్ వరకు 91 కి.మీ. పొడవైన రహదారి నిర్మాణం 2019లో ప్రారంభమైంది. దీని వ్యయం రూ.5,876 కోట్లు.బుందేల్‌ఖండ్ ఎక్స్‌ప్రెస్‌వే పేరుతో ఇటావా నుంచి చిత్రకూట్ వరకు 296 కి.మీ. పొడవున రూ.14,849 కోట్ల అంచ నాతో నిర్మిస్తున్న ప్రాజెక్టు 2017లో మంజూరైంది. 2019లో పనులు ప్రారంభమై 25 శాతం పూర్తయింది. మీరట్ నుంచి అలహాబాద్ వరకు గంగా ఎక్స్‌ప్రెస్‌వే పేరుతో రూ.36,402 కోట్ల వ్యయంతో 596 కి.మీ. మేర మరో రోడ్డు నిర్మాణం చేపడుతున్నారు.

## 'గులాబీ' చీడను వదిలించాలి: రేవంత్

**జైకిసాన్ నినాదంతో కాంగ్రెస్ కార్యాచరణ**

**హైదరాబాద్, పల్లెవెలుగు :** తానే పెద్ద రైతునని చెప్పుకొనే సీఎం కేసీఆర్.. సాగు చట్టాల విషయంలో అన్నదాతల వైపు ఎందుకు నిలబడట్లేదు? అని టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు, ఎంపీ రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. వ్యవసాయం ఉమ్మడి జాబితాలో ఉన్నందున, ఆ చట్టాలను అమలు చేయబోమంటూ తక్షణమే శాసనసభలో తీర్మానం చేస్తే సరిపోతుందని పేర్కొన్నారు. ఈ వెసులుబాటును వినియోగించుకోకుండా కేంద్రం చట్టం తెచ్చింది కాబట్టి కొనుగోలు కేంద్రాలను ఎత్తేస్తామంటూ కేసీఆర్ బేలగా మాట్లాడుతున్నారని, ఆయన నటనకు ఆస్కార్ అవార్డు ఇవ్వొచ్చని ఎద్దేవా చేశారు. ఈ విషయమై రానున్న మూడేళ్లు జై కిసాన్ నినాదంతో కాంగ్రెస్ భవిష్యత్తు కార్యాచరణ ఉంటుందని ప్రకటించారు. "మోదీ, కేసీఆర్ ఒక్కటయ్యారు. మన సమస్యలపై మనమే పోరాటం చేయాల్సి ఉంటుంది. తెలంగాణకు పట్టిన గులాబీ చీడను వదిలించేందుకు పోరాడాలి. ఇందుకోసం ఇంటికొకరు చొప్పున యువత కలిసి రావాలి" అని పిలుపునిచ్చారు. గాంధీభవన్‌లో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ హయాంలో తీసుకొచ్చిన సరళీకృత ఆర్థిక విధానాలకు సవరణలు తెచ్చి.. దేశాన్ని బహుళ జాతి కంపెనీలకు కట్టబెట్టేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. ప్రధాని మోదీకి అమ్ముడు పోయిన కేసీఆర్.. సాగు చట్టాలను రాష్ట్రంలో అమలు చేసే ఆలోచన చేస్తున్నారని దుయ్యబట్టారు. ఈ చట్టాలు అమలైతే గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు ఉండవని, గిట్టుబాటు ధర దక్కదని అన్నారు. సీఎం కేసీఆర్ చెబితేనే రైతులు సన్నరకం ధాన్యం పండించారని, మద్దతు ధరపై రూ.700 బోనస్ కలిపి ఇస్తేనే వారికి పెట్టుబడులు వచ్చే అవకాశం ఉందన్నారు. రైతాంగ, నిరుద్యోగ సమస్యలే అజెండాగా కాంగ్రెస్ కార్యచరణ ఉంటుందని స్పష్టం చేశారు. తన పాదయాత్రకు అన్ని విధాలుగా తోడ్పాటు అందించిన వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు. సూరీడు తనకు చాలా కాలంగా మిత్రుడని, తాను యాత్ర చేస్తుంటే ఆయనకు పాత జ్ఞాపకాలు గుర్తొచ్చి ఉండవచ్చని ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

## శంకర్ - రామ్‌చరణ్ చిత్రంలో కథానాయికగా రష్మిక?



**ఇంటర్నెట్ డెస్క్:** 'జెంటిల్‌మెన్' 'భారతీయుడు' 'అపరిచితుడు'లాంటి విజయవంతమైన చిత్రాలను తెరకెక్కించిన దర్శకుడు శంకర్. ప్రస్తుతం రామ్‌చరణ్ కథానాయకుడిగా ఓ సినిమా చేస్తున్నారు. ఈ చిత్రం శంకర్‌కు 15వ సినిమా, అలాగే రామ్‌చరణ్‌కు కూడా ఇది 15వ చిత్రమవడం విశేషం. పొలిటికల్ థ్రిల్లర్ నేపథ్యంగా తెరకెక్కనున్న చిత్రంలో కథానాయికగా రష్మిక మందన నటించనుందని వార్తలొస్తున్నాయి. చరణ్ – రష్మిక పేరును శంకర్, దిల్‌రాజులకు సూచించాడని చెప్పుకుంటున్నారు. దిల్‌రాజు నిర్మాతగా వ్యవహరిస్తున్న ఈ సినిమాను శ్రీ వేంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై నిర్మిస్తున్నారు. ఇది ఆ సంస్థకు 50వ చిత్రం. ఇంకా పేరు పెట్టని ఈ సినిమాని 3డీ ఫార్మాట్‌లో చిత్రీకరించాలని దర్శకుడు శంకర్ యోచిస్తున్నాడట. మరో వైపు అనిరుధ్‌ని సంగీత దర్శకుడిగా తీసుకోవాలనే ఆలోచనలో శంకర్ ఉన్నాడనే వార్తలొస్తున్నాయి. రష్మిక దక్షిణాది చిత్రాలతో పాటు బాలీవుడ్‌లో సిద్ధార్థ మల్హోత్రా కథానాయకుడిగా నటిస్తోన్న 'మిషన్ మజ్ను' అనే చిత్రంలో నటిస్తోంది. రష్మిక చాలా బిజీగా ఉన్నప్పటికీ శంకర్ దర్శకత్వంలో నటించేందుకు ఒప్పుకోనుందని సినీవర్గాల సమాచారం.

# ఐపీఎల్ వేలం: ఏ జట్టుతో ఎంత నగదు మిగిలింది?

**డీల్లీ:** క్రికెట్ ప్రేక్షకులను అలరించడానికి ఐపీఎల్ 14వ సీజన్ దగ్గరపడింది. వచ్చేనెల చివర్లో లేదా ఏప్రిల్ తొలి వారంలో ఆరంభమయ్యే అవకాశం ఉంది. ఈ క్రమంలోనే సీజన్‌కు ముందే అన్ని ఫ్రాంఛైజీలు తాము అట్టిపెట్టుకున్న, వదులుకున్న ఆటగాళ్ల జాబితాలను జనవరిలో విడుదల చేశాయి. అలాగే గతవారం ట్రేడింగ్ విండో కూడా ముగిసింది. ఇక మిగిలింది వేలం పాటే. అది కూడా ఈరోజు మధ్యాహ్నం జరగనుంది. దీంతో 2021 సీజన్‌కు ఆయా ఫ్రాంఛైజీలు కొత్తగా ఎవరెవరిని కొనుగోలు చేస్తున్నాయనే అంశంపై ఆసక్తి మొదలైంది. అయితే, అంతకన్నా ముందు ఆ ఫ్రాంఛైజీల వద్ద తమ ఖాతాల్లో ఇంకెంత నగదు మిగిలి ఉందనేది ప్రధానాంశంగా మారింది. మరి ఏయే జట్టుతో ఎంత డబ్బు ఉందో తెలుసుకుందాం.ఈ వేలంలో పాల్గొనడానికి మొత్తం 1,144 మంది ఆటగాళ్లు దరఖాస్తు చేసుకోగా, అందులో 292 మందిని ఎంపిక చేశారు. వారిలోనూ 164 మంది భారత ఆటగాళ్లకు, 125 విదేశీ ఆటగాళ్లకు, మరో ముగ్గురు అసోసియేట్ దేశాల ఆటగాళ్లకు అవకాశం కల్పించారు. ఇక ఈ 292 మంది క్రికెటర్లలో 61 మందినే వేలంలో ఫ్రాంఛైజీలు కొనుగోలు చేసే అవకాశం ఉంది. అత్యధికంగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు 11 మందిని తీసుకొనే అవకాశం ఉంది. ఎందుకంటే ప్రస్తుతం ఆ జట్టులో 14 మంది ఆటగాళ్లే ఉన్నారు. ఇప్పుడు వారితో మిగిలిన మొత్తం నగదు రూ.35.4 కోట్లు. గత నెలలో ఆ జట్టు అత్యధికంగా 10 మందిని వదిలేసింది. దీంతో మిగిలిన డబ్బుతో ఎంత మందిని తీసుకుంటుందనేది ఆసక్తిగా మారింది.తర్వాత అత్యధిక ఖాళీలున్న జట్లు పంజాబ్, రాజస్థాన్. ఈ రెండు జట్లు ఇంకా 9 మంది చొప్పున కొనుగోలు చేసే అవకాశం ఉంది. ప్రస్తుతం రాజస్థాన్ రూ.37.85 కోట్ల నగదుతో ఉండగా, పంజాబ్ లీగ్‌లోనే అందరికన్నా ఎక్కువ మొత్తం రూ.53.2 కోట్ల నగదుతో వేలంలో పాల్గొనబోతోంది. ఆపై దిల్లీ క్యాపిటల్స్, కోల్‌కతా నైట్ రైడర్స్ 8 మంది ఆటగాళ్ల చొప్పున కొనుగోలు చేసే అవకాశం ఉంది. దిల్లీ వద్ద రూ.13.4 కోట్లు ఉండగా, కోల్‌కతా వద్ద రూ.10.75 కోట్ల నగదు ఉంది. అయితే, ఈ రెండు జట్లకూ ఇప్పటికే మెరుగైన ఆటగాళ్లు ఉన్నా.. తమ రిజర్వ్ బెంచ్‌ను మరింత బలోపేతం చేసుకోవాలనే ఆలోచనతో ఉన్నాయి. దీంతో ఈ రెండు జట్లూ ఎవరెవరిని తీసుకుంటాయనే అంశంపై ఆసక్తి నెలకొంది. ఇక ముంబయి ఇండియన్స్ ఏడుగురు ఆటగాళ్లను కొనుగోలు చేయాల్సి ఉండగా, వారివద్ద రూ.15.35 కోట్ల నగదు ఉంది. ఈ జట్టులో స్టార్ ఆటగాళ్లకు, మ్యాచ్ విన్నర్లకు కొదవలేదు. అయితే, కీలక ఆటగాడు లసిత్ మలింగ స్థానంలో ఇంకో పేరొందిన ఆటగాడిని తీసుకోవాలనే ఆలోచనతో ఉంది. మరోవైపు చెన్నై సూపర్ కింగ్స్ ఆరుగురు ఆటగాళ్లను తీసుకొనే వీలుంది. వీరివద్ద రూ.19.9 కోట్ల నగదు ఉంది. చివరగా సన్‌రైజర్స్ హైదరాబాద్ కేవలం ముగ్గుర్ని మాత్రమే తీసుకునే అవకాశం ఉంది. ఎందుకంటే ఈ జట్టులో ఇప్పటికే 22 మంది ఆటగాళ్లున్నారు. తమ వద్ద ఉన్న రూ.10.75 కోట్లతో ఎవరిని కొనుగోలు చేయనుందో వేచి చూడాలి. ఏయే జట్టులో ఎంత మంది ఉన్నారు.. ఎన్ని ఖాళీలున్నాయి. ఎంత నగదు మిగిలి ఉందో చూడండి..



**చెన్నై సూపర్ కింగ్స్:** 19 మంది ఉన్నారు. ఏడుగురు విదేశీయులు, 6 ఖాళీలు. మిగిలిన నగదు రూ.19.9 కోట్లు.

**దిల్లీ క్యాపిటల్స్:** 17 మంది ఉన్నారు. ఐదుగురు విదేశీయులు, 8 ఖాళీలు. మిగిలిన నగదు రూ.13.4 కోట్లు.

**కింగ్స్ పంజాబ్:** 16 మంది ఉన్నారు. ముగ్గురు విదేశీయులు, 9 ఖాళీలు. మిగిలిన నగదు రూ.53.2 కోట్లు.

**కోల్‌కతా నైట్ రైడర్స్:** 17 మంది ఉన్నారు. ఆరుగురు విదేశీయులు, 8 ఖాళీలు. మిగిలిన నగదు రూ.10.75 కోట్లు.

**ముంబయి ఇండియన్స్:** 18 మంది ఉన్నారు. నలుగురు విదేశీయులు, 7 ఖాళీలు. మిగిలిన నగదు రూ.15.35 కోట్లు.

పల్లెవెలుగు


శుక్రవారం, 19 ఫిబ్రవరి, 2021

# ఎమ్మెల్యే సమక్షంలో చేనేత కార్మికులు చేరిక



**పల్లెవెలుగు ,గోనెగండ్ల:** మండల కేంద్రమైన గోనెగండ్లలో నివాసముంటున్న టిడిపికి చెందిన వంద మంది చేనేత కార్మికులు గురువారం రోజు ఎమ్మిగనూరు ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి సమక్షంలో వైసిపి పార్టీలోకి చేరినారు. వీరందరికి ఎమ్మెల్యే మనస్ఫూర్తిగా పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా చేనేత కార్మికులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి పరిపాలనాదక్షత నచ్చి పార్టీలోకి చేరుతున్నట్లు వారు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అంటే పేదల ప్రభుత్వమని అన్నారు. చేనేతల అభివృద్ధి కోసం సీఎం జగన్ మోహన్ రెడ్డి అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టారని, భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నారని అన్నారు. చేనేతల అభివృద్ధికి కృషి చేసే ఏకైక ప్రభుత్వమే జగనన్న ప్రభుత్వం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నాగేష్ నాయుడు, ఉప సర్పంచ్ రవి కుమార్ నాయుడు, మాజీ ఎంపిపి నస్రుద్దీన్, మాజీ కో ఆప్షన్ సభ్యులు బందా నవాజ్, వైసిపి నాయకులు మన్సూర్, మురళి నాయుడు, నేసే మునెప్ప, గోవిందు, దొరబాబు తదితరులు పాల్గొన్నారు

## స్వచ్ఛంద సంస్థల ఆత్మీయ కలయిక



**పల్లెవెలుగు, కడప కల్చరల్ :** కడప అసోషియేషన్ ఫర్ సర్వీస్ సొసైటీస్ ఆధ్వర్యంలో కడప ఎర్రముక్కపల్లిలోని నవజీవన్ నిరాశ్రయుల ఆశ్రమం లో కడప జిల్లాలోని స్వచ్ఛంద సంస్థల ఆత్మీయ కలయిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. మొదటి విడత గ్రామ పంచాయితీ ఎన్నికలలో పోరుమామిల్ల మండలం, రంగసముద్రం గ్రామపంచాయతీ ఎన్నికలలో పోటీ చేసి సర్పంచ్ గా గెలిచిన సామాజిక సేవకుడు, కాస్ కన్వీనర్ చిత్తా రవిప్రకాష్ రెడ్డి ని ఈ సందర్భంగా ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జూటూరు విజయ్ కుమార్, పుల్లగూర శ్రీనువాసులు, రాజశేఖర్, విష్ణు, రామకృష్ణారెడ్డి, రహమ్మతునిసా, శ్రీనువాసులురెడ్డి, నాగమ్మలరెడ్డి, శివశంకర్ వివిధ స్వచ్ఛంద సేవకులు పాల్గొన్నారు.

# మునిసిపల్ ఎన్నికల నిర్వహణకు సమాయత్తం



ఎన్నికల సామగ్రిని సిద్ధం చేస్తున్న నగర పాలక అధికారులు



**పల్లెవెలుగు, కర్నూలు:** మునిసిపల్ ఎన్నికలను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు కర్నూలు నగర పాలక అధికారులు, సిబ్బంది చురుగ్గా సమన్వయంతో అన్ని ముందస్తు ఏర్పాట్ల పనిలో నిమగ్నమయ్యారు. ఈమేరకు గురువారం స్థానిక పాత పోలీస్ కంట్రోల్ రూమ్ వద్ద ఉన్న దామోదరం సంజీవయ్య నగర పాలక పాఠశాలలో మునిసిపల్ అధికారులు నామినేషన్ల ఉపసంహరణ, పోలింగ్ తో పాటు ఎన్నికల ఆర్వోలు, ఏఆర్వోలకు అవసరమైయే సామగ్రిని సిద్ధం చేస్తున్నారు. నగర పాలక కమిషనర్ డి.కె.బాలాజీ పర్యవేక్షణలో అధికారులు నగరంలోని పోలింగ్ కేంద్రాల వారీగా ఒక్కొక్కటి సంచుల్లో భద్రపరుస్తున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ బాలాజీ ఎన్నికల సామగ్రిని పరిశీలించి పంపిణీ కేంద్రానికి చేరే ప్రక్రియపై అధికారులకు పలు సూచనలు చేశారు. అప్పగించిన ఎన్నికల విధులను ముందస్తుగా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. నగర పాలక ఎన్నికల్లో బాద్యులైన ఎన్నికల అధికారులు, ఉద్యోగులు ప్రవర్తనా నియమావళిని అనుసరించి మాత్రమే విధులు నిర్వర్తించాలని సూచించారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులకు అందజేస్తున్న మధ్యాహ్న భోజన నాణ్యత గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మునిసిపల్ కమిషనర్ డి.కె.బాలాజీ, అదనపు కమిషనర్ పి.వి.రామలింగేశ్వర్ స్వయంగా విద్యార్థులకు పెడుతున్న ఆహారాన్ని తిని గమనించారు. ప్రతి రోజూ నిర్దేశించిన మెనూ ప్రకారం విద్యార్థులకు శుచి, శుభ్రంగా, రుచిగా భోజనాన్ని అందించాలని ప్రధానోపాధ్యాయుడు ఎస్.రాజేశ్వర్ రెడ్డిని ఆదేశించారు. అదనపు కమిషనర్ పి.వి.రామలింగేశ్వర్, నగర పాలక మేనేజర్ చిన్నారాముడు, సుపరింటెండెంట్ ఇశ్రాయేల్, సీనియర్ అసిస్టెంట్లు రామకృష్ణ, శ్రీదేవి, అధికారులు నాగరాజు, రాజు, ఇంతియాజ్ ఉన్నారు.

# వైద్య సేవ చేస్తూ ప్రజా సేవకు అంకిత మౌతా : అల్వాల డాక్టర్ భాష

## అలువాల గ్రామ ఓటర్లు వంకాయ గుర్తు పై ఓటు వేసి నన్ను అత్యధిక మెజారిటీతో గెలిపించండి



**పల్లెవెలుగు, గోనెగండ్ల:** తండ్రి ఆశయాలు నెరవేర్చడానికి తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే జయనాగేశ్వర రెడ్డి, అలువాల తెలుగుదేశం పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు ప్రోత్సాహం తో సర్పంచ్ అభ్యర్థి గా చేస్తానంటున్న అలువాల గ్రామానికి చెందిన డాక్టర్ భాష.గోనెగండ్ల మండల పరిధిలోని అల్వాల గ్రామానికి చెందిన ఓ ప్రైవేట్ మెడికల్ ప్రాక్టీషనర్ అల్వాల గ్రామపంచాయతీ తెలుగుదేశం పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా ఎన్నికల బరిలో ఉన్నారు.ప్రజలకు వైద్యం చేయడమే కాదు ప్రజా సేవ కూడా చేసేందుకు స్థానిక ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు డాక్టర్ భాషా అంటున్నారు. పూర్తి వివరాల్లోకి వెళితే గోనెగండ్ల మండల పరిధిలోని అల్వాల డాక్టర్ నూర్ అహ్మద్ ఆర్ఎంపి వైద్యుడు గ్రామ అభివృద్ధికి తెలుగుదేశం పార్టీ బలోపేతానికి ఒక సైనికుడిలా కష్టపడ్డాడు.గ్రామంలో ఎవరికి ఎ చిన్న ఆరోగ్య సమస్య వచ్చినా 24 గంటలు గ్రామస్తులకు వైద్య సేవలు అందించారు. అంతేకాక ప్రజలు చిన్న చిన్న సమస్యలకు పోలీస్ స్టేషన్ చుట్టూ తిరుగరాదనే ఉద్దేశంతో అందరికీ సమ న్యాయం జరిగేలా పెద్దల సమక్షంలో పంచాయతీలు చేయడంలో అగ్రగామిగా నిలిచారు. అందుకే ఆయన అందరికీ ఆదర్శంగా నిలిచారు.ఈయన తండ్రి డాక్టర్ నూర చివరి శ్వాస వరకు గ్రామ ప్రజలకు వైద్ సేవలు అందించి స్వర్గస్తులయ్యారు. డాక్టర్ నూర అహ్మద్ ఆశయాలు నెరవేర్చడానికి ఆయన తనయుడు డాక్టర్ భాష అదే బాటలో ప్రయాణిస్తూ తండ్రికి తగ్గ తనయుడిలా వచ్చిన అవకాశాన్ని వదలుకోకుండా అల్వాల గ్రామ అభివృద్ధికి బాటలు వేయుటకు నడుంబిగించాడని చెప్పవచ్చు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ వైద్యం చేయడమే కాదు ప్రజా సేవ కూడా చేస్తానని అల్వాల గ్రామ ప్రజలు సర్పంచ్ ఎన్నికల్లో తనని గెలిపిస్తే గ్రామ అభివృద్ధికి కుల,మత, వర్ణ , వర్గాలకు అతీతంగా పని చేస్తానని, గ్రామంలో ఉన్న సిసి రోడ్లు, డ్రైనేజీ, వీధిలైట్లు, విద్య, వైద్యం బలోపేతానికి కృషి చేస్తానని,అలాగే గ్రామంలో త్రాగు, సాగునీరు వచ్చేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ నెల 21వ తేదీ జరిగే ఎన్నికల్లో వంకాయ గుర్తు పై ఓటు వేసి వేయించి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అల్వాల గ్రామం ఓటర్లను వేడుకుంటున్నానని అన్నారు.

# విజయోత్సవ ర్యాలీలో చౌడవరం ఉమామహేశ్వరరెడ్డి

**పల్లెవెలుగు ,చిట్వేలు:** మండల కేంద్రంలోని చిట్వేలి నందు అఖండ మెజారిటీతో ప్రజలు ఆశీర్వదించి చౌడవరం కుటుంబానికి అధికారాన్ని మరోసారి ప్రజలు ఇవ్వడం జరిగింది గత 70 సంవత్సరాల నుంచి ప్రజలకు ఎనలేని సేవలు అందిస్తున్న చౌడవరం కుటుంబం కు ఎన్నికలలో కూడా అఖండ విజయాన్ని సాధించి వారి కుటుంబానికి కానుకగా ఇవ్వడం జరిగిందని ప్రజలు అంటున్నారు కావున ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా ప్రజలు మాటతప్పని మడమతిప్పని కుటుంబానికి ఇంతటి భారీ మెజార్టీని ఇవ్వటం జరిగిందికావున ఇంతటి మెజార్టీతో గెలుపొందిన ప్రజానీకానికి కార్యకర్తలకు నాయకులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతూ మీ యొక్క విజయోత్సవ ర్యాలీని చోడవరం కుటుంబ సభ్యులు నిర్వహించడం జరిగిందని వారన్నారు భవిష్యత్తులో చిట్వేలి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మాట ఇచ్చిన ప్రకారం వారికి అవసరమైన దగ్గరుండి వారికి అవసరాలు తీర్చడమే ఉంచుకుని ముందుకు వెళ్తామని చోడవరం కుమార్ రెడ్డి అన్నారు కావున చిట్వేలి గ్రామ పంచాయతీని రాష్ట్రంలోని ఆదర్శ పంచాయ తీగా తీర్చిదిద్దేందుకు కార్యాచరణ ఈ రోజు నుంచే మొదలు పెడతా మని ఆయన ఈ సందర్భంగా తెలిపారు ప్రతి ఒక్కరు తమ విజయంలో భాగస్వాములు అని కావున తమ సేవలు చిట్వేలి ప్రజలం దరికీ సమతుల్యంగా ఉంటాయి ఎలాంటి భేదాభిప్రా యాలుప్రభుత్వం అందించే సేవలను ఎలాంటి అభ్యంతరాలులేకుండా కార్యాచరణ రూపొందిస్తామని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో చోడవరం కుటుంబసభ్యులు పార్టీ కార్యకర్తలు ప్రజలు నాయకులు తో పాటు వైకాపారాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మలిశెట్టి వెంకటరమణ కార్యకర్తలు హజరత్ రెడ్డి బండారు కొండయ్య నవీన్ నాని ప్రతాప్ యాదవ్ ప్రతాప్ మణికంఠ మనీ నాగరాజా మైనారిటీ నాయకులు గులాంభాష కరిముల్లా ఖాన్ కిరణ్ సీతారామయ్య హరినాథ్ సునీల్ రాజశేఖర్ రెడ్డ ఈ రసారెడ్డి ఆన్సార్ హేమంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నేడు రథ సప్తమి వేడుకలు



**పల్లెవెలుగు, చెన్నూరు :** చెన్నూర్ లో వెలసిన శ్రీ లక్ష్మీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం రథసప్తమి వేడుకలు అత్యంత వైభవంగా జరుగుతాయని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణాన్ని ఆలయ కమిటీ, అద్భుతంగా అలంకరించడం జరిగింది, ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లను చేశారు. తెల్లవారుజామున మూడు గంటలకు స్వామివారి కి పంచామృత అభిషేకము, 4 గంటలు ప్రత్యేక పుష్పాలంకరణ, ఐదు గంటలకి భక్తులకు స్వామి దర్శనం ఉంటుందని అన్నారు. 12 గంటల వరకు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం ఉంటుందని అనంతరం 12 గంటల నుంచి మహా అన్నదాన కార్యక్రమం ఉంటుందని అన్నారు. అలాగే సాయంత్రం గ్రామోత్సవము సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని కావున భక్తులందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు.

## బిఎస్పి సర్పంచ్ అభ్యర్థి విస్తృత ప్రచారం



**పల్లెవెలుగు, గోనెగండ్ల:** గోనెగండ్ల పంచాయతీ ఎన్నికల సందర్భంగా బహుజన్ సమాజ్ పార్టీ తరపున గోనెగండ్ల పంచాయితీ సర్పంచ్ అభ్యర్థి గా పసెద్దుల భాగ్యమ్మని మంచము గుర్తుకే మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని అని బహుజనులు ఎస్సీ ఎస్టీ బిసి మైనారిటీలు పేద ఓసీలు అందరూ కలిసి అత్యధిక మెజారిటీతో ప్రజలు మంచము గుర్తుకు మీ ఓటు వేసి గెలిపించాలని మండల అధ్యక్షుడు ఆనంద్ అన్నారు. ప్రచారంలో భాగంగా గోనెగండ్లలో కరపత్రం విడుదల చేశారు. విస్తృతంగా కొనసాగుతుంది ప్రచారం. బి వి ఎఫ్ జిల్లా కన్వీనర్ రాజ్ మార్ మాట్లాడుతూ గోనెగండ్ల ప్రజలు సర్పంచ్ నీ గెలిపిస్తే గ్రామ అభివృద్ధికి తోడ్పడతాము , గ్రామాన్ని సస్యశ్యా మలంగా తీర్చిదిద్దుతామని , కులము మతము భేదం లేకుండా పని చేస్తాము అనీ అన్నారు. ఈ ప్రచారంలో భాగంగా చిన్న మద్దిలేటి, రంగన్న, నరసన్న ప్రచారంలో పాల్గొన్నారు

## సర్పంచ్‌గా అవకాశం ఇవ్వండి..అభివృద్ధికి బాటలు వేద్దాం

### ఉంగరం గుర్తుకు ఓటు వేసి సుజాతమ్మను గెలిపించండి...






**పల్లెవెలుగు ,గోనెగండ్ల:** ఈనెల ఫిబ్రవరి 21 తేదీన జరగబోయే గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గోనెగండ్ల మండలం పరిధిలోని కులుమాల మాజీ సర్పంచ్ డాక్టర్ శ్రీనివాసులు బలపరుస్తున్న సుజాతమ్మను గ్రామ ప్రజలందరూ గెలిపించాలని, గ్రామాల్లో వైసిపి నాయకులు ఇంటి ఇంటికి తిరుగుతూ విస్తృతంగా ప్రచారం ప్రారంభించారు ప్రచారంలో డాక్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ బీసీ కాలనీ నుండి పెద్ద మర్రివీడు నీళ్ళ ట్యాంకు వరకు, బస్టాండ్ నుండి కింద గేరి వంక వరకు రోడ్డు మరమ్మతుల పనులు ఉన్నాయని, దీనికి సంబంధించి 50 లక్షల వరకు బిల్లులు మంజూరు అయిందని, ఎన్నికల కోడ్ ఉన్నందువలన పనులు ఆపవలసి వచ్చిందని చెప్పారు. ఎన్నికల కోడ్ తీసేసిన వెంటనే రోడ్డు మరమ్మతు పనులు ప్రారంభిస్తామని అన్నారు. గ్రామానికి మౌలిక సౌకర్యాలైన మంచినీరు, విద్యుత్,విద్య, వైద్యము మొదలైనవన్నీ గ్రామ ప్రజలకు అందేలా చేస్తామని అన్నారు. కాబట్టి గ్రామ ప్రజలందరూ సుజాతమ్మ గుర్తు అయిన ఉంగరం గుర్తుకు ఓటు వేసి వేయించి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. గెలిపిస్తే తన విజయం గ్రామ ప్రజలకు అంకితం చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ప్రచారానికి హాజరైన వైసిపి నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఏడవరోజు గజ వాహన దర్శనం



**పల్లెవెలుగు, కర్నూలు:** పవిత్ర తుంగభద్రా నది తీరాన వెలసిన, సంకల్ బాగ్ హరిహర క్షేత్రంలో కలియుగ ప్రత్యక్షదైవం అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామి వారి 15వ వార్షిక బ్రహ్మోత్సవాలు భాగంగా ఏడవరోజు 18/02/2021గురు వారం తెల్లవారుజామున 5,గం" లకు ఉదయాస్తమ సేవ, పంచామృత అభిషేకము, మృత్యుంజయ ఆయుష్య హెూమము, మహాలింగార్చన తదనంతరం మహా మంగళహారతి 1500 మందికి అన్న సంతర్పణ కార్యక్రమం జరిగినది. సాయంకాలం 4.30 నిం"లకు దీపాలంకరణ సాయంకాలం 6 గంటలకు శ్రీవారు గజ వాహనం మీద ఎన్. ఆర్. పేట, కొత్తపేట, ప్రకాష్ నగర్ పురవీధులలో భక్తులకు దర్శనం ఇవ్వడం జరిగింది. ఈ రథోత్సవ కార్యక్రమంలో వందల మంది భక్తులు పాల్గొని స్వామివారి సేవకు పునీతులు అయ్యారని కర్నూలు నగర బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు కల్లే. చంద్రశేఖర్ శర్మ కార్యదర్శి హెచ్‌కే.. రాజశేఖర రావు, బ్రాహ్మణ సంఘం ప్రదాన సలహదారులు హెచ్‌కే. మనోహరరావు కమిటి సభ్యులు పూజారులు కె. జి. ప్రభాకర రావు , దేవేళ్ల విజయకుమారు గారు, ప్రసన్న గారు, గురురాజగారు తెలిపినారు.

## భక్తులతో పూజలందుకున్న నారసింహుడు



**రుద్రవరం, ప్రభన్యూస్:** మండలంలోని చిలకలూరు గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి ప్రహ్లాద వరద స్వామి ఉత్సవ మూర్తులకు గురువారం రెవెన్యూ అధికారులు భక్తులు ఘనంగా పూజలు నిర్వహించారు. పవిత్ర పుణ్యక్షేత్రమైన అహోబిలంలో మార్చి నెలలో జరుగనున్న నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలకు కళ్యాణ మహోత్సవానికి ఆహ్వానం పలికేందుకు నరసింహస్వామి పార్వేట నిర్వహించడం సాంప్రదాయం. పార్వేట లో భాగంగా శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి శ్రీ ప్రహ్లాద వరద స్వామి ఉత్సవ మూర్తులు గురువారం చిలకలూరు గ్రామం లో భక్తులతో పూజలు అందుకున్నాడు. ఈ సందర్భంగా విఆర్వో ఓబయ్య పంచాయతీ కార్యదర్శులు మునయ్య తులసి రెవెన్యూ సిబ్బంది సచివాలయ సిబ్బంది ఉత్సవ మూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవ మూర్తులు గ్రామంలో కి రావడంతో గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది. అదే రోజు రాత్రి ఉత్సవ మూర్తుల పల్లకి తిప్పారెడ్డిపల్లె గ్రామం చేరుకుంది. గ్రామ సమీపంలో కి ఉత్సవమూర్తుల పల్లకి చేరుకోగానే గ్రామస్తులంతా మేళతాళాలతో పల్లకి వద్దకు చేరుకొని శ్రీ లక్ష్మీనరసింహస్వామి శ్రీ ప్రహ్లాద వరద స్వామిని పూలమాలలతో అలంకరించి కాయ కర్పూరాలు సమర్పించి ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామంలోకి మేళతాళాలతో ఘనంగా స్వాగతించారు. నరసింహ స్వామి ఉత్సవ పల్లకి గ్రామంలోకి చేరుకోవడంతో గ్రామంలో కొత్త పాత బంధుమిత్రులతో పండుగ వాతావరణం నెలకొంది.

## ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోండి

### నంద్యాల మున్సిపల్ ఎన్నికల అధికారి , నంద్యాల మున్సిపల్ కమిషనర్ వెంకట కృష్ణ



**పల్లెవెలుగు, నంద్యాల:** ప్రజలు నిర్భయంగా స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవలని నంద్యాల మున్సిపల్ ఎన్నికల అధికారి మరియు నంద్యాల మున్సిపల్ కమిషనర్ వెంకట కృష్ణ అన్నారు. గురువారం నంద్యాల మున్సిపల్ కార్యాలయంలో నంద్యాల మున్సిపల్ ఎన్నికల అధికారి మరియు మున్సిపల్ కమిషనర్ వెంకటకృష్ణ మాట్లాడుతూ మార్చి 10 వ తారీఖున జరిగే మున్సిపల్ ఎన్నికల యందు ప్రజలు నిర్భయంగా స్వేచ్ఛగా ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కు ను వినియోగించుకోవాలి అని అన్నారు ఎన్నికలు సజావుగా నిర్వహించుటకు ఎన్నికల అత్తారింటి వారి ఆదేశానుసారం మోడల్ కోడ్ కాంటాక్ట్ బృందాన్ని ఎస్ ఎస్ టీం బృందాలను ఫ్లయింగ్ స్క్వాడ్ ఎం సి ఎం సి బృందాలను నియమించడం జరిగిందని ఆయన అన్నారు.

## తెదేపా జిల్లా నేత రోళ్ళ సుబ్రమణ్యం మృతికి "రెడ్యం" సంతాపం

### తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి "రెడ్యం"



**పల్లెవెలుగు, కడప:** తెదేపా జిల్లా నేత, కమలాపురం మండల అధ్యక్షురాలు శ్రీమతి సురేఖ భర్త రోళ్ళ సుబ్రమణ్యం (61) బుధవారం అనారోగ్యంతో మృతి చెందారు. కమలాపురం లోని ఆయన స్వగృహంలో గురువారం రోళ్ళ సుబ్రమణ్యం మృతదేహంపై తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రెడ్యం వెంకటసుబ్బారెడ్డి పుష్పగుచ్చం ఉంచి శ్రద్ధాంజలి ఘటించి, వారి కుటుంభ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా రెడ్యం మాట్లాడుతూ రోళ్ళ సుబ్రమణ్యం తెదేపా కోసం అహర్నిశలు కృషి చేశారని ఆయన కొనియాడారు. సీనియర్ తెదేపా నేత రోళ్ల మృతి అత్యంత బాధాకరమని , తెదేపా కి తీరని లోటని "రెడ్యం" పేర్కొన్నారు.

## ఉప సర్పంచ్‌గా ఎన్నికైన బురాన్ ఉద్దీన్‌కు ఘనంగా సన్మానం



**పల్లెవెలుగు, బనగానపల్లె :** గ్రామ పంచాయతీ ఎన్నికలలో మేజర్ గ్రామ పంచాయతీలో ఉప సర్పంచ్‌గా ఎన్నికైన బురాన్ ఉంద్దిన్‌కి ఘన సన్మానం చేశారు. ఈ విజయంపై ముస్లిం జేఏసీ నాయకలు కలిసి ఆర్ఆర్ ఫంక్షన్ హాల్‌లో సభ ఏర్పాటు చేయాలని ముస్లిం జేఏసి సభ్యుల యెక్క అంగీకారతో నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని వారు తెలిపారు. టిడిపి తరపున ఏకగ్రీవం అయిన 10 మంది వార్డు మెంబర్స్ , ఉప సర్పంచ్ పదవి ముస్లింలకే మద్దతు ఇచ్చి కేటాయించడం వలన చాలా గర్వకారణం అని అన్నారు. మన బీసి జనార్దన్ రెడ్డికి మరొక సారి ధన్య వాదాలు తెలుపుకుంటునామన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ జయన్న వెల్కమ్ ఫోటో స్టూడియో అల్తాఫ్ టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధి కోసం పాటుపడతా : సర్పంచ్ పెద్ద మౌలాలి





**పల్లెవెలుగు, ఆత్మకూరు:** పంచాయతీ మూడో దశ ఎన్నికల ఫలితాల్లో అధికార వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మద్దతుదారులు భారీ సంఖ్యలో విజయాలను నమోదు చేశారు. ఇస్కాల గ్రామంలో ఎమ్మెల్యే ఆర్థర్ వర్గం అభ్యర్థి పెద్ద మౌలాలి భారీ మెజార్టీతో విజయం సాధించారు. తన సమీప అభ్యర్థి లింగస్వామి పై 272 ఓట్ల మెజార్టీతో ఘన విజయం సాధించారు. ఇస్కాల గ్రామంలో మొత్తం 12 వార్డులకు గాను ఎనిమిది వార్డులు సర్పంచ్ పెద్ద మౌలాలి గెలుచుకోగా నాలుగో వార్డు లు వేరే వర్గం అభ్యర్థులు గెలుపొందారు. సర్పంచ్ పెద్ద మౌలాలి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి సర్పంచ్ అభ్యర్థిగా గెలిపించిన గ్రామ ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో నెలకొన్న సమస్యలపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరిస్తానని మౌలిక వసతులపై దృష్టి సారించి గ్రామాభివృద్ధి కోసం పాటుపడతానని తెలిపారు.

## దామగట్ల గ్రామాన్ని ఆదర్శ పంచాయతీగా తీర్చిదిద్దుతా



**పల్లెవెలుగు, నందికొట్కూరు:** నందికొట్కూరు మండలము దామగట్ల గ్రామపంచాయతీనీ ఆదర్శ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దుతానని స్థానిక పంచాయతీ సర్పంచి మాధవరం సుశీలమ్మ పేర్కొన్నారు. గ్రామాన్ని 100 శాతం అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తా మని పేర్కొ న్నారు. నందికొట్కూరు నియోజకవర్గ శాసనసభ్యులు తోగుర్ ఆర్థర్ ఆశీస్సులతో, గ్రామ ప్రజల సహకారం తో పంచాయతీ సర్పంచ్ గా రాజకీయ అవకాశం కల్పించిన గ్రామ వైకాపా నాయకులకు, కార్యకర్తలకు, ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు. గురువారం నందికొట్కూరు ఎమ్మెల్యే ఆర్థర్ ను కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్బగా ఆమె మాట్లాడుతూ సర్పంచి పదవీ కాలంలో నూటికి నూరు శాతం దామ గట్ల గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు తన వంతు కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. గ్రామంలో మౌలిక వసతుల కల్పనలో భాగంగా సిమెంట్ రోడ్లు, త్రాగునీటి వసతి, డ్రైనేజీ వ్యవస్థ అభివృద్ధి తదితర అభివృద్ధి పనులకు తనవంతు కృషి చేస్తానన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పరిపాలన లో భాగంగా మహిళలకు అధిక స్థాయిలో రాజకీయ అవకాశం కల్పించబడింద న్నారు. గ్రామ పంచాయతీకి అవసరమైన మౌలిక వసతులులలో భాగంగా గత కొన్ని సంవత్సరాలుగా రైతులు పొలాలకు వెళ్ళు రహదారి సమస్యను పరిష్కారం చేస్తామనీ వ్యవసాయ పొలాల్లో కి రహ దారులు నిర్మిస్తామన్నారు . గ్రామములో మంచి నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు. రాజకీయాలకు అతీతంగా కుల మత వర్గ రహిత పాలన అందిస్తామని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రతి ఒక్కరికీ లబ్ధిచేకుర్చి గ్రామాభివృద్ధికి కృషి కృషి చేస్తామన్నారు . ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు మాధవరం ఏసు రత్నం, వేల్పుల చిన్న నాగన్న, నల్లమల ఏసన్న, స్థానిక వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు కుటుంబాలకు అండగా ఉంటాం : జిల్లా ఎస్పి

### అనారోగ్యంతో మరణించిన పోలీసు కుటుంబాలకు రూ.4 లక్షల 'భద్రత' ఎక్స్ గ్రేషియా చెక్కులను అందచేసిన జిల్లా ఎస్. పి కే.కే.ఎన్ అన్బు రాజన్ ఐపిఎస్



**పల్లెవెలుగు, కడప:** ఇటీవల అనారోగ్యంతో మరణించిన కానిస్టేబుల్ ఓ.నరసింహ రాజు (పి.సి 196), ఏ.శ్రీకాంత్ (పి.సి.2890) ల కుటుంబాలకు జిల్లా ఎస్. పి కే.కే.ఎన్ అన్బు రాజన్ ఐ.పి.ఎస్ గారు రూ.4 లక్షల చొప్పున 'భద్రత' ఎక్స్ గ్రేషియా చెక్కులను గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో అందచేశారు. ఓ.నరసింహ రాజు (పి.సి 196) సతీమణి ఓ.సరిత, ఏ.శ్రీకాంత్ (పి.సి.2890) సతీమణి రూత్ ప్రశాంతి లకు జిల్లా ఎస్.పి శ్రీ కే.కే.ఎన్ అన్బురాజన్ ఐ.పి.ఎస్ చెక్కులను అంద చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్. పి కె.కె.ఎన్ అన్బు రాజన్ మరణించిన సిబ్బంది కుటుంబ యోగక్షేమాలు విచారించారు. పోలీసు శాఖ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అంకిత భావంతో విధులు నిర్వహిస్తూ అనారోగ్యంతో మరణించడం బాధాకరమని, పోలీసు శాఖ ఎప్పటికీ వారి సేవలను గుర్తుంచుకుంటుందన్నారు. కుటుంబాలకు పోలీసు శాఖ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ(పరిపాలన) ఖాసిం సాహెబ్, ఏ.ఓ డి.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## న్యాయవాదులకు రక్షణ లేదు.. హత్య చేసిన వారిని శికించాలి



### -న్యాయవాదులకు రక్షణగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు

### -కొత్త చట్టాలు తీసుకురావాలినంద్యాల బార్ అసోసియేషన్ డిమాండ్

**పల్లెవెలుగు, నంద్యాల:** తెలంగాణ రాష్ట్రంలో హైకోర్టు న్యాయవాద దంపతులను హత్య చేసిన వారిని వెంటనే శిక్షించాలని ఈరోజు కర్నూలు జిల్లా నంద్యాల లో కోర్టు విధులు బహిష్కరించి వారి ఆత్మకు శాంతి కలగాలని కోరారు .ఈ సందర్భంగా లినంద్యాల బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సూర నాగరాజ రావు జనరల్ సెక్రెటరీ ఓబుల్ రెడ్డి,న్యాయవాది రామచంద్రుడులి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యమంత్రులు కేసీఆర్ వైయస్ జగన్ మోహన్ రెడ్డి న్యాయవాదులకు రక్షణగా కొత్త చట్టాలు తీసుకొని వచ్చి న్యాయవాదులకు కట్టుదిట్టమైన రక్షణ కల్పించాలని డిమాండ్ చేస్తున్నాం హత్యకు గురైన దుండగులను వెంటనే చట్టప్రకారం శిక్షించాలని వారు డిమాండ్ చేశారు అనంతరం న్యాయవాదులు అందరూ కోర్టు విధులు పరిష్కరించి న్యాయవాది దంపతులకు ఆత్మ శాంతి కలగాలని మౌన ప్రదర్శన చేయడం జరిగింది.

## గతంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలే నన్ను గెలిపిస్తాయి

### సర్పంచ్ అభ్యర్థి ఘంటసాల గాంధీ ఏడుకొండలు



**పల్లెవెలుగు,నేతాజీ ప్రతినిధి ఏలూరు:** దెందులూరు నియోజకవర్గం రూరల్ మండలం గుడివాకలంక గ్రామంలో ఘంటసాల గాంధీ ఏడుకొండలు దంపతులు తెలుగుదేశం పార్టీ శ్రేణులు బలపరిచిన అభ్యర్థిగా సర్పంచ్ పోటీలో ఉన్నారు.తన భార్య ఘంటసాల గాంధీ సర్పంచ్ గా పోటీ చేస్తున్నందున మంచం గుర్తు పై మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని ఏడుకొండలు కోరారు.తెలుగుదేశం ప్రభుత్వంలో హాస్పిటల్ చైర్మన్ ఐదు సంవత్సరాలు పని చేశా నన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా వైద్య ఖర్చుల లో సగం ఖర్చు తిరిగి వ్యక్తిలకు గ్రామా0ల్లో సుమారు 87 లక్షలు అందజేశామన్నారు.గ్రామంలో యువతకు.మహిళలకు ఉపాధి శిక్షణా కార్యక్రమాలు చేపట్టామన్నారు.కుటుంబంలో చనిపోయిన వ్యక్తికి చంద్రన్న భీమా ద్వారా రెండు లక్షలు.మూడు లక్షలు.ఐదు లక్షలు రూపాయలు శరీరంలో అవయవాలు కోల్పోయిన దాన్నిబట్టి అందజేశామన్నారు.15 సంవత్సరాలు గ్రామ పెద్దగా పని చేసిన అనుభవం ఉందని ఘంటసాల ఏడుకొండలు వివరించారు.10వార్డు మెంబర్లతో కలిసి వాటర్లును మంచం గుర్తుపై అమూల్యమైన ఓట్లు వేసి అఖండమెజార్టీ చేకూర్చాలని కోరారు.ఇతరులు చెప్పే మోసపూరిత మాటలు నమ్మ వద్దన్నారు. గత టిడిపి ప్రభుత్వంలో అర్హతగల ప్రతి ఒక్కరికి పెన్షన్లు అందించా మన్నారు. అదే విధంగా గ్రామములో అర్హత ఉన్న అన్ని వర్గాల నిరుపేదల కు టుంబాలకు పక్కా ఇళ్లు కట్టించడానికి. కట్టుకోవదని కి సువర్ణ అవకాశం రానున్నదని సర్పంచ్ అభ్యర్థి తెలిపారు. గ్రామంలో మరింత అభివృద్ధి జరగా లంటే పాతబడిపోయిన అభ్యర్థు లను. పాతనీరును వదిలేసి.పనిచేసే యువతకు అవకాశ మిచ్చి.ఓటు అనే ఆయుధంతో అభ్యర్థులను మీరే ఎంచు కోవాలన్నారు.కొత్త నీరు ఆస్వాదించాలని హితవు పలికా రు.ఎవరికీ ఇబ్బంది కలగకుండా నాయకులతో గ్రామ పెద్దలతో కలసి అనేక మైనటువంటి కార్యక్రమాలు చేపట్టా నున్నమని తెలిపారు.మీరందరూ మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ కి అండగా నాకు తోడుగా ఉంటారని నమ్మకంతోనే తమ గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేస్తున్నన్నారు.తమను గుర్తించి.ఎమ్మెల్యే సహకారంతో నన్ను బలపరచిన గ్రామ పెద్దల సాక్షిగా.మీకు సేవకుడిగా ఉంటానని హామీ ఇస్తున్నానని ఘంటసాల గాంధీ ఏడుకొండలు విజ్ఞప్తి చేశారు.

## ప్రాశాంత ఎన్నికల నిర్వహణకు అందరు సహకరించాలి : డీఎస్పీ





**పల్లెవెలుగు బ్యూరో కడప :** కడప జిల్లా ఎర్రగుంట్ల మండలంలో జరగబోయే నాలుగో విడత పంచాయతీ ఎలక్షన్ సర్పంచ్ , వార్డు అభ్యర్థులతో కడప డిఎస్పి సునీల్ సమావేశం నిర్వహించారు. సర్పంచ్, వార్డు అభ్యర్థులు అందరితో ప్రశాంతంగా ఎన్నికలు జరుపుకుంటామని ప్రతిజ్ఞ చేయించారు.ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా సహకరించాలని అయన ప్రజలను కోరారు. ఎన్నికలలో ఎవరైనా ఎన్నికల నియమావళి ఉల్లంగించి అరాచకాలు సృష్టించాలని చూస్తే వారు ఎంతటి వారైనా కఠినమైన శిక్ష ఉంటుందన్నారు.

## మేము గెలిస్తే ప్రజలే సర్పంచులు : టిఎన్ఎస్ఎఫ్




**పల్లెవెలుగు, గోనెగండ్ల:** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యాక్షుడు,మాజీ శాసనసభ్యులు డా.బివి జయనాగేశ్వర రెడ్డి గారి ఆశీర్వాదంతో బలపరిచిన అభ్యర్థి శ్రీమతి పింజరి దస్తగిరమ్మ ను ప్రజలు,యువకులు గెలిపిస్తే ప్రజలే సర్పంచులు అని టిఎన్ ఎస్ ఎఫ్ నాగరాజు అన్నారు. ఈ సందర్భంగా గ్రామ అద్యక్షుడు మల్లేష్ అధ్యక్షత జరిగిన సమావేశంలో సర్పంచ్ అభ్యర్థి దస్తగిరమ్మ మాట్లాడుతూ పెద్దమర్రివీడు గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గెలిపిస్తే పంచాయితీ నిధులతో గ్రామాన్ని సస్య శ్యామలం చేస్తామని,యువకులకు పంచాయతీ నిధులతో ఉపాధి శిక్షణ కొరకు ప్రత్యేక శిక్షణ తరగతులు,మరియు జాబ్ మేళాలు నిర్వహించి ఉపాధి కల్పిస్తామని అన్నారు.క్రీడాకారులకు చేయూత,ప్రతిరోజు త్రాగునీరు ప్రజలకు అంది స్తామని,ఇంకా ఎక్కడెక్కడ వీధి కుళాయిలు లేవో అక్కడ ఏర్పాటు చేస్తామని,అవసరమైన చోట నీటి గుమ్మిలు కూడా ఏర్పాటు చేస్తామని అన్నారు.పారిశుద్ధ్య కార్మికులను రెగ్యులర్ చేసే విధానం,వారి భద్రతకు ప్రత్యేక చొరవ తీసుకుంటామని అన్నారు.11వ వార్డు మెంబర్ రత్నమ్మ మాట్లాడుతూ సీసీరోడ్లు,డ్రైనేజీలు,త్రాగునీటి కుళాయిలు పంచాయితీ తీర్మానంతో కొత్త కనెక్షన్లు ఇస్తామని,కొత్త కనెక్షన్ తీసుకున్నా వెంటనే పంచాయతీ కార్యాలయంలో రశీద్ ఇస్తామన్నారు.గతంలో కుళాయి కలెక్షన్ ఉండి రశీదు లేని వారికి ఉచితంగా రశీదు ఇస్తామని అన్నారు.భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి లేదని వారికి కూడా పంచాయతీ సర్పంచ్ తీర్మానంతో వారి సమస్యలను పరిష్కరిస్తామని,అలాగే ట్రాక్టర్ కార్మికుల కష్టాలు కూడా తీరుస్తామని అన్నారు.ఇక అన్నీ రంగాల కార్మికులకు ప్రమాద భీమా ,వారి పిల్లల సంక్షేమం కొరకు రాబోయే రోజుల్లో మంచి మంచి కార్యక్రమాలు చేపడతామని చెప్పారు.ఈ కార్యక్రమంలో అబ్దుల్ల,రాము,రంగస్వామి,నజీర్ ,ప్రవీణ్ ,చంద్ర,ముస్తాఫా, దూద్ బాష,గోపాల్ ,హాజవలి తదితరులు పాల్గొన్నారు.

పల్లెవెలుగు తెలుగు దిన పత్రిక

శుక్రవారం, 19 ఫిబ్రవరి, 2021

# పోలీసు కుటుంబానికి భద్రత చెక్కు అందజేత



**పల్లెవెలుగు, క్రైమ్ కర్నూలు:** జిల్లా పోలీసు శాఖలో పని చేస్తూ అనారోగ్యంతో మృతి చెందిన బాధిత పోలీసు కుటుంబానికి జిల్లా ఎస్పీ డాక్టర్ ఫక్కీరప్ప కాగినెల్లి ఐపియస్ గారు జిల్లా పోలీసు కార్యాలయంలో గురువారం భద్రత చెక్కును అందజేశారు. 1996 బ్యాచ్ కు చెందిన హెడ్ కానిస్టేబుల్ కె. పాములేటి ( హెచ్.సి 614) నంద్యాల ఒకటవ పోలీసుస్టేషన్ లో పనిచేస్తూ అక్టోబర్ 06 వ తేది 2020 సంవత్సరంలో అనారోగ్యం మృతి చెందారు. భద్రత ఫండ్ క్రింద వచ్చిన చెక్కును హెడ్ కానిస్టేబుల్ భార్య కె. జ్యోతి గారికి రూ. 3 లక్షల 64 వేల 129 రూపాయల భద్రత చెక్కును జిల్లా ఎస్పీ గారు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిపిఓ ఎ ఓ శ్రీ సురేష్ బాబు, ఎస్పీ గారి పి ఎ శ్రీ నాగరాజు, పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు శ్రీ నాగరాజు ఉన్నారు.

# మెడల్స్‌తో తిరిగి రండి..!
## - క్రీడాకారులకు సూచించిన డా. పార్థసారధి



**పల్లెవెలుగు,కర్నూలుబ్యూరో:** ఆర్చరీ రాష్ట్రస్థాయిలో పాల్గొనే క్రీడాకారులు మెడల్స్‌తో తిరిగిరావాలని బీజేపీ ప్యానలిస్ట్ డా. పార్థసారధి వాల్మీకి సూచించారు. గురువారం నగరంలోని బీ క్యాంపులో ఆర్చరీ రాష్ట్రస్థాయి క్రీడలో పాల్గొనేందుకు విజయవాడకు వెళ్లనున్న బాలబాలికలను కలిసి అభినందించారు. ఈ సందర్భంగా డా. పార్థసారధి మాట్లాడుతూ ఆర్చరీ క్రీడకు ఏకాగ్రత, పట్టుదల, ఓపిక ఉండాలని, అప్పుడే లక్ష్యాన్ని ఛేదించవచ్చన్నారు. అనంతరం క్రీడాకారులకు టీ షర్టులను అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం జెండా ఎగరడం ఖాయం- టి.జి భరత్



**పల్లెవెలుగు, కర్నూలు:** కర్నూలు మున్సిపల్ కార్పోరేషన్ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ సత్తా చాటబోతోందని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి టి.జి భరత్ అన్నారు. గురువారం ఆయన 6,7,8,9,10 వార్డులకు పోటీ చేస్తున్న కార్పోరేటర్ అభ్యర్థులు, ముఖ్య నాయకులతో మౌర్య ఇన్‌లో సమావేశం నిర్వహించారు. మున్సిపల్ ఎన్నికల్లో ఏ విధంగా ముందుకు వెళ్లాలన్న దానిపై చర్చించారు. రాష్ట్రంలో ప్రజలు తెలుగుదేశం పార్టీవైపు చూస్తున్నారన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో కార్పోరేటర్‌గా పోటీ చేస్తున్న అభ్యర్థులతో పాటు వార్డుల్లో ముఖ్యనాయకులు కష్టపడి పనిచేయాలని సూచించారు. నిత్యం అందుబాటులో ఉంటూ కష్టపడి పనిచేసే వారిని ప్రజలు ఎప్పటికైనా ఆదరిస్తారన్నారు. ఎలాంటి ఒత్తిళ్లకు భయపడకుండా ధైర్యంగా ముందుకు వెళ్లాలన్నారు. ఈ సమావేశంలో 6వవార్డు కార్పోరేటర్ అభ్యర్థి షేక్ షహనాజ్, 7వ వార్డు జంషేద్ బాషా, 8వ వార్డు పరమేష్, 9వ వార్డు రబియా బస్రీన్, 10వ వార్డు అదీబ్ ఇబ్రహీం, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ఈ అన్నం మేము తినలేము..!
## బీసీ కాలేజ్ బాయ్స్ హాస్టల్ విద్యార్థులు ఆవేదన, పురుగులు పడ్డా బియ్యంతో అన్నం

**పల్లె వెలుగు, ఆదోని టౌన్:** ఆదోని పట్టణం లోని బీసీ కాలేజ్ బాయ్స్ హాస్టల్ లో పురుగులు పట్టిన బియ్యం తో అన్నం వడ్డిస్తున్నారు అని విద్యార్థులు ఈ అన్నం తినలే మని ఆవేదన వ్యక్తం చేశారు విద్యార్థులు విలేకర్లతో మాట్లాడుతూ చాలా రోజుల నుంచి ఈ అన్నం తింటున్నా మని చెప్పారు అలాగే అన్నంలోకి సాంబార్ గాని పప్పు ఏమి బాగుండదని వారు ఆవేదన వ్యక్తం చేశారు మేము హాస్టల్ వార్డెన్ అడిగిన పట్టించుకోవడంలేదని



వారన్నారు ఇక ఈ అన్నం తినని చాలా మంది విద్యార్థులు బయట హోటల్లో తింటున్నాము అని అన్నారు హాస్టల్లో 70 సంచులు బియ్యం ఉన్నాయని అయిపోయిన తర్వాత వేరే బియ్యం వస్తాయని విద్యార్థులతో వార్డెన్ చెప్పారని విద్యార్థులు చెప్పారు ఇప్పటికైనా ఉన్నత అధికారులు చరు తీసుకొని విద్యార్థులకు మంచి బియ్యముతో అన్నం పెట్టాలని అని విద్యార్థులు వాపోతున్నారు.

# రీ పోలింగ్ నిర్వహించాలని కలెక్టరేట్ ఎదుట ధర్నా

**పల్లెవెలుగు ,కల్లూరు అర్బన్ :** పులికొండ లో రీ పోలింగ్ నిర్వహించాలని గురువారం కలెక్టరేట్ ముందు పులికొండ గ్రామ ప్రజలు, టిడిపి నాయకులు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి గౌరవ వెంకటరెడ్డి పాల్గొని మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ ఎలక్షన్స్ లో వైసిపి నాయకులు, వాలంటీర్లు ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. టిడిపి నాయకులు గెలిచిన పంచాయతీ లలో అధికార పార్టీ అభ్యర్థులు గెలిచినట్లు గా అధికారుల మీద ఒత్తిడి తీసుకువస్తున్నారని ఆరోపించారు. అనంతరం గౌరు వెంకటరెడ్డితో కలసి గ్రామస్తులు డి ఆర్ వో కు వినతి పత్రము అందజేశారు. ఈ కార్యక్రమంలో పులికొండ మాజీ సర్పంచ్ చంద్ర, రంగస్వామి నాయుడు, సర్పంచ్ అభ్యర్థి దేవరతిప్ప లక్ష్మీదేవి, దేవరతిప్ప పాండు, శివ, శ్రీరంగడు, టిడిపి నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారుస

# కరోనా వాక్సిన్ వేసుకోండి



**పల్లెవెలుగు, కర్నూలు:** కరోనా నుండి రక్షణ పొందండి అని కర్నూల్ సర్వజన వైద్య శాల సూపరిండెంట్ డా. నరేంద్ర నాథ రెడ్డి అన్నారు. గురువారం ఆసుపత్రి లోని కోవిడ్ వాక్సిన్ సెంటర్‌లో కరోనా వాక్సిన వేసుకొని 28 రోజులు అయిన సందర్భంగా రెండవ డోస్ వాక్సిన్ నేడు వేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా వాక్సిన్ వల్ల తనకు ఎటువంటి చిన్నపాటి ఆరోగ్య సమస్యలు ఎదురు కాలేదని వాక్సిన్ వేసుకోవడం వల్ల మరింత ధైర్యం వచ్చిందని తెలిపారు. ఆసుపత్రి లో ఇప్పటి వరకు మొదటి డోస్ క్రింద 3153 మంది వాక్సిన్ వేయించుకోవడం జరిగిందని ఇంతవరకు ఎవరికి ఆరోగ్య సమస్యలు ఎదురుకాలేదని తెలిపారు. ఎంతో ఖర్చుతో కూడిన వాక్సిన్ ను ప్రభుత్వం ఉచితంగా మొదట ఫ్రంట్ లైన్ వారియర్స్ అయిన ఆరోగ్య సిబ్బందికి వాక్సిన్ అందిస్తోందని దీన్ని ప్రతి ఒక్క ఆరోగ్య సిబ్బంది వినియోగించుకోవాలని అనవసర ఆందోనలతో వాక్సిన్ వేసుకోకపోవడం సుముచితం కాదని పేర్కొన్నారు. మెడికల్ కాలేజ్ మరియు ఆసుపత్రి సిబ్బంది తప్పక వాక్సిన్ వేసుకుంటే కరోనా నుండి రక్షణ పొందవచ్చునని అంతేకాక తమ విధులను ధైర్యంగా నిర్వర్తించ వచ్చునని తెలిపారు. ఇతర దేశాల్లో మరియు మన దేశం లోని ఇతర రాష్ట్రాల్లో కూడా కరోనా కేసులు సంఖ్య మళ్ళీ పెరుగుతోందని ఆరోగ్య సిబ్బంది ఇది గమనించాలని కోరారు. ఆరోగ్య సిబ్బంది నిరంతరం ఆసుపత్రికి వచ్చే రోగులకు సేవలు అందిస్తూ వుంటారని కావున వారు కరోనా నుండి రక్షణ పొందడం ఎంతైనా అవసరం అని అందుకే వాక్సిన్ వేసుకోవడం అవసరం అన్నారు. కావున మొదటి డోస్ వేసుకొనివారు ఈ నెల 25 వ తేధి వరకు అవకాశం వుందని తప్పక వేసుకోవాలని కోరారు. సూపరిండెంట్ తో పాటు రెండవ డోస్ వేసుకున్న వారికో ఆసుపత్రి డెప్యూటీ సూపరిండెంట్ డా.ప్రభాకర రెడ్డి, ఏ.ఆర్.యం.ఓ డా.వెంకట రమణ, ప్రొఫెసర్ డా. కొండారెడ్డి, వై.యస్.ఆర్. ఆరోగ్య శ్రీ చీఫ్ ర్యాంకో డా.సునీల్ కమార్ రెడ్డి , ఇంచార్జ్ ప్రొఫెసర్ డా.వెంకట రమణ,అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.శివబాల నర్సింగ్ సూపరిండెంట్ గ్రేడ్ 2 శ్రీమతి నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# రవాణా భద్రతతోనే జీవితానికి రక్ష

**➲బహుముఖ వ్యూహంతో రోడ్డు ప్రమాదాలు నివారిద్దాంస**

**➲రవాణాశాఖ అదనపు కమిషనర్ ఎస్.ఏ.వి.ప్రసాదరావు**



**పల్లెవెలుగు , విజయవాడ:** సెల్‌ఐటి న్యూస్: రోడ్డు భద్రత పై అవగాహన నిరంతర ప్రక్రియ ప్రతీ ఒక్కరిలో సామాజిక చైతన్యం తీసుకొచ్చేందుకు ఉద్యమించాల్సిన అవసరం ఉందని సోషల్ మీడియా వేదికగా మరింత ప్రచారానికి చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర రవాణాశాఖ అదనపు కమిషనర్ ఎస్.ఏ.వి.ప్రసాదరావు చెప్పారు. నగరంలోని ఉపరవాణా కమిషనర్‌కార్యాలయంలో బుధవారం నిర్వహించిన 32వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల ముగింపు కార్యక్రమంలో కమిషనర్ ప్రసాదరావు ముఖ్యఅతిథిగా పాల్గొని కృష్ణా జిల్లా రవాణాశాఖ రూపొందించిన రోడ్డుభద్రతా అవగాహనా కార్యక్రమాలకు చెందిన ఫేస్‌బుక్ ఖాతాను ఆవిష్కరించి గాలిలోకి బెలూన్లను ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు రోడ్డుభద్రతపై అవగాహన కల్గించేందుకు సామాజిక ఉద్యమం తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. స్వచ్ఛంధ సంస్థలు, ప్రభుత్వ శాఖల సమన్వయంతో రహదారి భద్రతపై అవగాహన కల్పించడం ద్వారా కనీసం 10 నుంచి 15 శాతం మేర రోడ్డు ప్రమాదాల్లో మరణాలను తగ్గించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రోడ్డు ప్రమాదాల వలన ఏడాదికి 8 వేలమంది మరణిస్తున్నారని, గత ఏడాది కరోనా విపత్తు సమయంలో రోడ్డు రవాణా లేని కారణంగా మరణాలు సంఖ్య 7 వేలకు తగ్గిందన్నారు. ప్రతీ ఒక్కరూ విధిగా ట్రాఫిక్ నియమాలు పాటించాలన్నారు. చిన్నపిల్లలకు తల్లిదండ్రులు లైసెన్స్ లేకుండా వాహనాలు ఇవ్వవద్దని సూచించారు. దేశ వ్యాప్తంగా సంభవించిన రోడ్డు ప్రమాదాల్లో దాదాపు 71 శాతం కేవలం అతివేగం వల్లే జరుగుతున్నాయన్నారు. నివేదికల ప్రకారం ఏడాదికి భారతదేశంలో సుమారు 5 లక్షల రహదారి ప్రమాదాలు జరుగుతుండగా ఇందులో లక్షన్నర మంది మరణిస్తున్నార ని వారి పై ఆధారపడిన వేలాది కుటుంబాలు వీధి పాలవుతున్నారని, ఈవిషయాన్ని ప్రతీ ఒక్కరూ గుర్తెరగాలని కోరారు. ప్రమాదాల్లో సుమారు 3 లక్షలమంది గాయాలపాలవుతున్నారని, వీరిలో కొందరు వికలాంగులుగా మారుతుండడం దురదృష్టకరమన్నారు. ఉపరవాణా కమిషనర్ యం.పురేంద్ర మాట్లాడుతూ జిల్లాలో జనవరి 18 నుంచి ఫిబ్రవరి 17 వరకు 32వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు ఘనంగా నిర్వహించి ప్రజలను చైతన్యవంతులను చేశామన్నారు. రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా వివిధ కళాశాలల్లో అవగాహన సదస్సులు నిర్వహించడం వాహనచోదకులకు ప్రత్యేక చైతన్య కార్యక్రమాలను నిర్వహించి రోడ్డు భద్రతపట్ల అవగాహన కల్పించడంతో పాటు ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించబోమని ప్రతిజ్ఞలు చేయించడం జరిగిందన్నారు. రోడ్డు భద్రతపై అవగాహన కలిగించే వర్క్షాపులు నిర్వహణ, 2019 నూతన మోటారు వాహనాలు చట్టంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించామన్నారు. ఇది నిరంతర ప్రక్రియ అని ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని పేర్కొన్నారు. రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనల పై ప్రజల్లో మరింత అవగాహన కల్పించే క్రమంలో సోషల్ మీడియాను వేదికగా వినియోగించుకుని విస్తృత ప్రచారం కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగానే ప్రత్యేక ఫేస్‌బుక్ ఖాతాను రూపొందించామన్నారు. ట్రాఫిక్ నియమాలు తూచతప్పకుండా పాటించడ మే ప్రతీ ఒక్కరి జీవితానికి రక్ష అన్నారు. రహదారి ప్రమాదాల్లో మరణించినవారిలో 70 శాతం మంది 15 నుంచి 45 సంవత్సరాల వయస్సు ఉన్నవారేనని అన్నారు. రహదారి ప్రమాదాల్లో రోజుకు 418 మంది మరణిస్తున్నారని నివేదికలు పేర్కొంటున్నాయన్నారు. ఈప్రమాదాలను తగ్గించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రజల సహకారంతో రోడ్డు ప్రమాదాలను, మరణాలను గణనీయంగా తగ్గించడమే లక్ష్యంగా రవాణాశాఖ కృషి చేస్తుందన్నారు. వాహనదారులు ద్విచక్రవాహనాలు, కార్లలో ప్రయాణించేటప్పుడు వారి వ్యక్తిగత భద్రత కోసం హెల్మెట్, సీటుబెల్ట్ తప్పనిసరిగా ఉపయోగించాలన్నారు. ప్రతీ ఒక్కరూ ఇది వారి సామాజిక బాధ్యతగా గుర్తించాలని పురేంద్ర హితవు పలికారు. కార్యక్రమంలో వీడు స్వచ్ఛంధ సంస్థ ప్రతినిధి యం.వాసు, రవాణాశాఖ ఆర్టీఓలు కె.రామప్రసాద్, ఏ.విజయసారథి, మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్లు జి.సంజీవకుమార్, కె.ఆర్.రవికుమార్, నారాయణస్వామి, కార్యాలయ పరిపాలనా అధికారి సి.హెచ్.శ్రీనివాసరావు, రవాణాశాఖ ఉద్యోగుల సంఘం జోనల్ అధ్యక్షుడు యం.రాజబాబు, ఉద్యోగులు, శిక్షణ పొందుతున్న డ్రైవర్లు, వాహనదారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆదరించి.. అవకాశం ఇవ్వండి
## ఆదర్శ గ్రామంగా మరింత అభివృద్ధి చేస్తా:నల్లమెల్లి వనిత పరదేశి కుమార్



**పల్లెవెలుగు,ఏలూరు:** దెందులూరు నియోజకవర్గం మండలం మార్కాపురం (పాలగూడెం)గ్రామానికి చెందిన నల్లమెల్లి వనిత ప్రదేశ్ కుమార్ టిడిపి శ్రేణులు బలపరిచిన అభ్యర్థిగా సర్పంచ్ రేసులో ఉన్నారు.తెలుగుదేశం పార్టీ తరపున వనిత సర్పంచ్ తన గుర్తు మంచం పై తమ అమూల్యమైన ఓటు ముద్ర వేసి తమకు విజయం చేకూర్చాలని ఓటర్లను అభ్యర్థిస్తూ పాలగూడెం గ్రామంలో విస్తృత ప్రచారం చేస్తున్నారు.గ్రామంలో 12 వార్డులకు గాను.వాటర్లు 2,330 మంది ఉన్నారని.గతంలో ఉండే పెన్షన్లు కన్న మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ నేతృత్వంలో గత పాలకులు పనిచేసిన సమయంలో అనేక మందికి పెన్షన్లు కల్పించమన్నరు. సిసి రోడ్లు.డ్రైనేజీలు. మెయిన్ రోడ్డు. ఇలా పలు అభివృద్ధి కార్యక్రమాలు గ్రామంలో చేశారన్నరు.చంద్రన్న బీమా కింద రెండు లక్షలు.మూడు లక్షలు.5 లక్షల రూపాయలు అర్హులకు అందించారన్నారు.ఆడపడుచులకు పసుపు కుంకుమ.చంద్రన్న పెళ్లి కానుక. పశువుల రుణాలు.అదే విధంగా గ్రామములో నిరుపేదలకు 120 కుటుంబాల వారికి టిడిపి ప్రభుత్వం లోనే మార్కాపురం గ్రామంలో పక్కా ఇళ్లు కట్టించమని వనిత పరదేశి కుమార్ తెలిపారు.గ్రామంలో రోడ్లు.డ్రైనేజీలు.సిసి రోడ్లు. గ్రావెల్ రోడ్లు.మంచినీటి సౌకర్యం ఇలా ఎవరికీ ఇబ్బంది కలగకుండా నాయకులతో గ్రామ పెద్దలతో కలసి అనేక మైనటువంటి కార్యక్రమాలు చేపట్టామన్నారు.గతంలో తాము చేసిన అభివృద్ధి.సేవా కార్యక్రమాలు తోనే ఓటర్లు తెలుగుదేశం పార్టీ వైపు నిలబడ్డారని అదే తమ గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.గత అనుభవంతోనే తమను గుర్తించి.మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్.గ్రామ పెద్దలు.టిడిపి నాయకులు తమను బలపరచరని వనిత తెలిపారు.అందరికీ అందుబాటులో ఉంటూ గ్రామంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేయడానికి మరింత కృషి చేస్తానన్నారు.ఓటరు మహాశయులు మంచం గుర్తు పై వేసి తనకు వార్డు మెంబర్లకు అఖండ విజయం చేకూర్చాలని నల్లమెల్లి వనిత పరదేశి కుమార్ విజ్ఞప్తి చేశారు.

# టీడీపీ సర్పంచ్ అభ్యర్థి హైమావతిని గెలిపించండి
## క్యారెట్ గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని కూలీలను అభ్యర్థిస్తున్న సర్పంచ్ అభ్యర్థి హైమావతి





**పల్లెవెలుగు, గోనెగండ్ల:** మండలకేంద్రమైన గోనెగండ్లలోని టీడీపీ నాయకులు టీడీపీ సర్పంచ్ అభ్యర్థి హైమావతి ని గెలిపించాలని పొలాల్లో పనిచేస్తున్న కూలీలను కోరుతూ...ప్రచారం చెప్పట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎమ్మిగనూరు టీడీపీ మాజీ ఎమ్మెల్యే జయనాగేశ్వర రెడ్డి, మాజీ రైల్వే శాఖ మంత్రి కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి లు బలపరిచిన గోనెగండ్ల మేజర్ పంచాయితీ టీడీపీ పార్టీ సర్పంచ్ అభ్యర్థి హైమావతిని గెలి పించాలని గ్రామంలో ఇంటింటికి వెళ్లి ప్రచారం చేస్తూ...పొలాల్లోకి వెళ్లి కూలీల తో హైమావతి క్యారెట్ గుర్తు పై ఓటు వేసి వేయించి గెలిపించాలని కోరారు. గోనెగండ్ల పంచాయితీలో ఉన్న సమస్యలు పరిష్కరించుకుందామని,గ్రామం అభివృద్ధి చేసు కుందాంమని అన్నారు. ఈ కార్యక్రమంలో గోనెగండ్ల టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

Editor , Publisher, Printer & Owner : **M. KRUPAVARAM,** Door NO. 46/788A, 1st Floor, Opp III Town Police Station, Budhawar Peta, Kurnool 518002, A.P.
Printed at : Narendra Printers, 64/156, Near Municipal Open Air Theatre, S.Nagappa Street, Kurnool - 518 001, *pallevelugu999@gmail.com*, Phone No: 08518 - 279555. Regd : RNI No. APTEL/2013/48484